Published from Ananthapuramu

PRGI NO:APTEL/2023/90641

ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



లోపలి పేజీలో

"అనంత" దారి పట్టిన రాష్ట్ర మంత్రులు

అనంతపురము ANANTHAPURAMU

| సంపుటి:03 | సంచిక:17 | ఆదివారం | సెప్టెంబరు 07, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల: 3 రూ |
|---|---|---|---|---|---|---|
| Vol.No.03 | Issue No.17 | Sunday | 07 September 2025 | Editor: K.Purushothamakumar | Pages 8 | Rs 3\- |

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




## లిక్కర్ కేసు... ముగ్గురికి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన ఏసీబీ కోర్టు

2

**ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు రెగ్యులర్ బెయిల్ ✠ పాస్‌పోర్టులు కోర్టుకు అప్పగించాలని ఆదేశం ✠ మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన ఏసీబీ కోర్టు**

లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ31గా ఉన్న ధనుంజయ్ రెడ్డి, ఏ32గా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, ఏ33గా ఉన్న బాలాజీ గోవిందప్పలకు ఏసీబీ కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. ఒక్కొక్కరు రూ. లక్ష చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది.



## సీడాప్ ద్వారా 5ఏళ్లలో 50వేలమందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యం

**✠ 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి ✠ అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నాం ✠ ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు ✠ జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతకు మంత్రి లోకేష్ అభినందన**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీడాప్, ఓంక్యాప్ బలోపేతంపై దృష్టిసారించామని, సీడాప్ ద్వారా రాబోయే అయిదేళ్లలో ఇతర దేశాల్లో 50వేలమందికి ఉద్యోగావకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ & ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్, ఇండో యూరో సింక్రనైజేషన్ & జర్మన్ హెల్త్ కేర్ సంయుక్త భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్లేస్ మెంట్ పథకం (నర్సింగ్ ప్రొఫెషనల్స్) కింద 14మంది నర్సింగ్, హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ కి జర్మనీలోని ప్రముఖ ఆసుపత్రుల్లో ఉద్యోగాలు కల్పిస్తూ కాల్ లెటర్స్ అందాయి. ఈ సందర్భంగా ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో జర్మనీలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... తొలిబ్యాచ్ లో సీడాప్ ద్వారా మొత్తం 171 మందికి శిక్షణ ఇవ్వగా, ఇప్పటికే వివిధ విభాగాల్లో 40మంది ఎంపికయ్యారని, 14 మంది త్వరలోనే జర్మనీ వెళ్తున్నారని అన్నారు. మిగిలిన అభ్యర్థులు కూడా వివిధ దశల్లో శిక్షణ పూర్తి చేస్తున్నారు, వారికి త్వరలోనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన– విదేశ్ అనుసంధానంతో గ్రామీణ యువతకు అంతర్జాతీయ ప్లేస్ మెంట్స్ లక్ష్యంగా సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

అంతర్జాతీయ అవకాశాలే చంద్రబాబు లక్ష్యం

అంతర్జాతీయస్థాయి ఉద్యోగావకాశాలను ఆంధ్రప్రదేశ్ యువత అందిపుచ్చుకోవాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబుగారి లక్ష్యం. చంద్రబాబు ముందుచూపుతో ఐటిని ప్రోత్సహిం చడంవల్ల ఈరోజు విదేశాల్లో పనిచేసే భారత ఐటి ప్రొఫెషనల్స్ లో 30శాతం తెలుగువారే ఉన్నారు. ఇప్పుడు ఎఐ & ఎంఎల్, క్వాంటమ్ టెక్నాలజీలపై దృష్టిసారించారు. ప్రస్తుతం జర్మనీ వెళ్తున్న ప్రతిఒక్కరూ మరో 10మందికి స్ఫూర్తిగా నిలవాలి. విదేశీ ఉద్యోగాల వల్ల మీ కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మారిపోతాయి. అంతర్జాతీయ స్థాయి అవకాశాలను మన విద్యార్థులు అందిపుచ్చుకునే విధంగా సీడాప్-ఓంక్యాప్ ద్వారా విదేశీ భాషల్లో శిక్షణ ఇస్తున్నాం.




## వైద్య కళాశాలల ప్రయివేటీకరణకు చంద్రబాబు పచ్చజెండా

**- ఆరోగ్యశ్రీలో ఇన్సూరెన్స్ విధానానికి ప్రభుత్వ కుట్ర - ఇది పూర్తిగా ప్రజావైద్య రంగాన్ని నిర్వీర్యం చేయడమే - ఆరోగ్యశ్రీ అంటే గుర్తొచ్చేది దివంగత వైఎస్సారే - 2019 వరకు రాష్ట్రంలో కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే- జగన్మోహన్ రెడ్డి హయాంలో 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలు- రూ.8,500 కోట్ల నిర్మాణ వ్యయంతో ఏర్పాటుకు సిద్ధం- తొలి ఏడాదే 5 కాలేజీల ప్రారంభం- ఈ ఏడాది ప్రారంభానికి సిద్ధంగా మరో 5 కాలేజీలు- కూటమి ప్రభుత్వం రాకతో నిలిచిపోయిన మెడికల్ కాలేజీల నిర్మాణం- అడ్డగోలుగా ప్రయివేటీకరణకు సిద్ధమైన చంద్రబాబు ప్రభుత్వం- ఆరోగ్యశ్రీ అంటేనే వైయస్సార్, జగన్మోహన్ రెడ్డి మాత్రమే- ప్రజల్లో ఆ మంచి పేరును చెరిపేయాలని చంద్రబాబు కుట్ర- అందులో భాగంగానే వైద్య కాలేజీల ప్రయివేటీకరణ- ఇన్సూరెన్స్ విధానం ద్వారా తమ వారికి కేటాయించుకునే కుట్ర- ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడితే చూస్తే ఊరుకోం- ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపీ పోరాటం - మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రయివేటీకరణ రద్దు: మాజీమంత్రి విడదల రజని**

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి

జగన్మోహన్ రెడ్డి హయాంలో మొదలుపెట్టిన 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటీకరణ చేయడం ద్వారా.. వైద్య ఆరోగ్య రంగంలో రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు తీరని ద్రోహం చేస్తున్నారని మాజీ మంత్రి విడదల రజని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ఆరోగ్యశ్రీ అంటే దివంగత నేత వైయస్సార్ మాత్రమే గుర్తుకు వస్తారని, ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి హయాంలో చేపట్టిన నాడు-నేడు, నూతన వైద్య కాలేజీల నిర్మాణం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిల్చిపోతుందని స్పష్టం చేసారు. ప్రజల్లో ఆ మంచి పేరును చెరిపివేయాలన్న కుట్రతో పాటు, ఇన్సూరెన్స్ పేరుతో తమ వారికి కట్టబెట్టడానికే... కూటమి ప్రభుత్వం ప్రయివేటీకరణకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఇంకా ఆమె మాట్లాడుతూ "జగన్మోహన్ రెడ్డి హయాంలో 5 ఏళ్లలో 11 మెడికల్ కాలేజీల నిర్మాణం..ప్రయివేటీకరణ పేరుతో జగన్మోహన్ రెడ్డి హయాంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం నాశనం చేస్తోంది. రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై ఆలోచన చేయాలి. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలలు మాత్రమే అందుబాటులో ఉంటే.. కేవలం 5 ఏళ్ల కాలంలోనే జగన్మోహన్ రెడ్డి హయాంలో రూ.8500 కోట్ల ఖర్చుతో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.




## స్మార్ట్ ఫోన్లు వచ్చాక లఘు చిత్రాలకు పెరిగిన ఆదరణ: మంత్రి నిమ్మల

ప్రజాభూమిప్రతినిధి,పశ్చిమగోదావరి:

స్మార్ట్ ఫోన్లు వచ్చాక లఘు చిత్రాలకు విపరీతమైన ఆదరణ పెరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. లఘు చిత్రాలు ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతో పాటు వినోదాన్ని కలిగిస్తున్నాయని చెప్పుకొచ్చారు. శనివారం పాలకొల్లులో జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో నాల్గో అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

మిగతా 2లో



లోపలి పేజీలో

## జిల్లా, అంతరాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్టులతో పటిష్టమైన నిఘా పెట్టాలి




## జగన్ అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారు -పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజాభూమిప్రతినిధి,పిఠాపురం

వైసీపీ అధినేత జగన్ యూరియా కొరత పేరుతో అనవసర రాద్ధాంతం చేస్తూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్రస్థాయిలో విమర్శించారు. రైతులకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని, వాస్తవాలను తెలుసుకోకుండా జగన్ విమర్శలు చేయడం తగదని ఆయన హితవు పలికారు.

మిగతా 2లో



## అసెంబ్లీకి రాకపోతే ఉప ఎన్నికలే.. జగన్ కు రఘురామకృష్ణరాజు హెచ్చరిక

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రతిపక్ష హోదా దక్కలేదనే కారణంతో వైసీపీ శాసనసభ్యులు అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తే, వారి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు హెచ్చరించారు. నిబంధనల ప్రకారం అవసరమైన సంఖ్యాబలం లేకపోయినా, ప్రతిపక్ష హోదా కోసం జగన్ ఒక చంటి పిల్లాడిలా మారాం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

మిగతా 2లో



## ఎట్టకేలకు సొంత గూటికి..

సుప్రీంకోర్టు ఆదేశాలతో భారీ బందోబస్తు నడుమ తాడిపత్రిలోకి అడుగు

లోపలి పేజీలో



## ముగిసిన ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం

ప్రజాభూమిప్రతినిధి,ఖైరతాబాద్ :-

ఖైరతాబాద్ మహాగణపతి గంగమ్మ ఒడికి చేరాడు. లక్షలాది మంది భక్తుల జయజయధ్వానాల నడుమ హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంతో నవరాత్రుల పాటు అశేష భక్తజన పూజలందుకున్న గణనాథుడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శనివారం ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ నుంచి కదిలిన గణనాథుడి శోభాయాత్ర, మధ్యాహ్నం 12 గంటల సమయానికి ట్యాంక్‌బండ్‌కు చేరుకుంది. ఈ యాత్ర కోసం విజయవాడ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన భారీ వాహనాన్ని వినియోగించారు. ఎన్టీఆర్ మార్గ్‌లోని నాలుగో నంబర్ క్రేన్ వద్దకు విగ్రహాన్ని చేర్చారు. అక్కడ ఖైరతాబాద్ ఉత్సవ సమితి సభ్యులు స్వామివారికి తుది పూజలు నిర్వహించారు. పూజల అనంతరం, భారీ క్రేన్ సాయంతో లంబోదరుణ్ణి నెమ్మదిగా హుస్సేన్ సాగర్‌లోకి నిమజ్జనం చేశారు.

## కర్ణాటక సీఎం కారుకు జరిమానా.. 50 శాతం డిస్కౌంట్‌తో చెల్లింపు



**✠ చలానాలపై రాయితీ ప్రకటించిన కర్ణాటక ప్రభుత్వం ✠ 50 శాతం డిస్కౌంట్ ఇస్తూ వాహనదారులకు ఊరట ✠ రాయితీ అనంతరం రూ. 8,750 చెల్లించిన సిద్ధరామయ్య**

బెంగళూరు:కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తాను ప్రయాణించే వాహనంపై ఉన్న పెండింగ్ చలానాలను రాయితీతో చెల్లించారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాహనదారులకు ఊరటనిస్తూ కర్ణాటక ప్రభుత్వం ఇటీవల 50 శాతం రాయితీ పథకాన్ని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ఈ పథకాన్ని ఉపయోగించుకుని జరిమానా చెల్లించారు.

మిగతా 2లో

## జిఎస్‌టి నాలుగు శ్లాబులు విధించడం బిజెపి నిర్ణయం కాదు : సీతారామన్

న్యూఢిల్లీ : జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నా రు. నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా




ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'సామాన్యులపై దృష్టిసారించి సంస్క రణలు చేపట్టాము. సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు బాగా తగ్గనున్నాయి' అని ఆమె అన్నారు.

# సంపాదకీయం

## జనసేనకు భారీ లోటు అదే... వ్యూహం రెడీ ?

జనసేన

ఏపీలో మూడవ రాజకీయ పార్టీగా ఆవిర్భవించిన జనసేన నెమ్మదిగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతోంది. పాతికేళ్ళ పాటు రాజకీయాల్లో ఉంటాను అని 2014లో ప్రకటించి మరీ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన వారు పవన్ కళ్యాణ్. అందుకు తగినట్లు గానే తొలి ఎన్నికల్లో పోటీ చేయలేదు. బీజేపీకి టీడీపీకి మద్దతు ఇచ్చారు. ఇక 2019 ఎన్నికల్లో పోటీ చేశారు, అయితే తాను పోటీ చేసిన రెండు సీట్లలో ఓటమి చవి చూసారు. ఇక 2024లో టీడీపీ బీజేపీలతో కలసి భారీ పొత్తునే కుదిర్చారు. అలా ఏపీ రాజకీయాలను మలుపు తిప్పేలా అధ్భుతమైన ఫలితాలను సాధించారు.ఇక ఏపీలో కూటమి ప్రభుత్వంలో జనసేన కీలక పాత్ర పోషిస్తోంది. ఉప ముఖ్య మంత్రి వంటి పదవిని పవన్ అందుకున్నారు. చంద్రబాబు తరువాత స్థానంలో ఆయన ఉన్నారు. రాజకీయంగా ఈ అవకాశాన్ని జనసేన వాడుకుంటోంది. అయితే అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు కావస్తున్నా జనసేన ఇంకా గట్టిగా తన ప్రభావం చూపించలేకపో తోంది. విస్తరించాల్సిన తీరులో ముందుకు సాగడం లేదు అన్నది ఉంది అంతే కాదు జనసేన మీద విమర్శలు వస్తే గట్టిగా రియాక్ట్ అయి మరోసారి వాటిని రిపీట్ చేయనీయ కుండా లాజిక్ తో దెబ్బకొట్టి అవతల పెట్టే వారు లేకుండా పోయారు అన్నది ఉంది. ఇదే జనసేనకు అతి పెద్ద కొరత లోటు అని అంటున్నారు.జనసేన పార్టీ వాయిస్ వినిపించాలి అన్నా లేక ప్రభుత్వం లో ఉంటూ తాము చేస్తున్నది ఎప్పటిక పుడు జనాలకు చేరువ చేసే వారు కావాలీ అంటే తప్పకుండా అధికార ప్రతినిధులు ఉండాల్సిన అవసరం ఉంది అని అంటున్నారు. వైసీపీ చేస్తున్న విమర్శలను ధీటుగా ఎదుర్కొని జవాబు చెప్పేవారు కావాల్సి ఉంది. అంతే కాదు టీవీ డిబేట్ లో సమర్ధంగా పార్టీ ఫిలాసఫీని ముందు పెట్టి ప్రత్యర్ధుల నోర్లు మూయించే వారు కూడా అవసరం ఉంది అంటున్నారు.

ఇక తాజాగా విశాఖ వేదికగా మూడు రోజుల పాటు జనసేన నిర్వహించిన పార్టీ సమావేశాలలో ఇదే అంశం మీద చర్చ సాగింది అని అంటున్నారు. జనసేనకు సమర్ధులు అయిన అధికార ప్రతినిధులు ఉంటే పార్టీ ప్రభుత్వం మీద వచ్చే విమర్శలను తిప్పికొడతారు అని అభిప్రాయం అయితే వ్యక్తం అయింది అని అంటున్నారు. దీని మీద కూడా అధినాయకత్వం అందరి అభిప్రాయాలను తీసుకుందని అంటున్నారు. ఇక జనసేన ప్రకటించిన త్రిశూల్ వ్యూహం అదే అని అంటున్నారు. ఈ వ్యూహంలో భాగంగా ముగ్గురు రాష్ట్ర స్థాయి అధికార ప్రతినిధులను వీలైనంత తొందరలో నియమిస్తారు అని అంటున్నారు. వీరి ద్వారా పార్టీని ప్రభుత్వాన్ని బలంగా మరింత పెద్ద ఎత్తున జనంలోకి తీసుకుని వెళ్తారు అని అంటున్నారు. వైసీపీ వంటి పార్టీలు చేసే విమర్శలకు బలంగా జవాబు చెప్పాల్సిన అవసరం గురించిన జనసేన అధినా యకత్వం ఈ విధంగా పార్టీలో చర్యలు తీసుకోనుం దని అంటున్నారు. చూడాలి మరి ఆ నియామకాలు ఎపుడు జరుగుతాయో.

# సీడాప్ ద్వారా 5ఏళ్లలో 50వేలమందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యం

మొదటిపేజీ తరువాయి
హార్డ్ వర్క్ కు ప్రత్యామ్నాయం లేదు, పట్టుదల, కమిట్ మెంట్ తో యువత ముందుకు సాగాలి. బాబు సూపర్ – 6 లో ప్రధాన హామీ అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన. ఈ లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నాం. ఈనెలలోనే నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభించ బోతున్నాం. ఇకపై చదువు పూర్తయిన తర్వాత కాకుండా చదువుకునేటప్పుడే జర్మనీ, జపాన్ వంటి విదేశీ భాషల్లో శిక్షణ ఇస్తాం. మన బిడ్డలకు ఇమిగ్రేషన్ ద్వారా మెరుగైన విదేశీ ఉద్యోగాలు కల్పించాలన్న ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం. జర్మనీ, జపాన్ లో హెల్త్ కేర్, నర్సింగ్ ప్రొఫెషనల్స్ కు మంచి డిమాండ్ ఉందని అన్నారు.

మహిళా సాధికారిత ద్వారా సమాజాభివృద్ధి

ఆర్థిక స్వాతంత్య్రం ద్వారానే సమాజంలో మార్పు సాధ్యం. విదేశీ ఉద్యోగాల ద్వారా మీ కలలను సాకారం చేసుకొని కుటుంబాలకు గర్వకారణంగా నిలవండి. సమాజాభివృద్ధిలో మహిళా సాధికారిత కీలక పాత్ర పోషిస్తుంది. అందుకోసమే స్త్రీశక్తి వంటి పథకాలు, దీపం-2 వంటి పథకాల ద్వారా వారికి చేదోడుగా నిలుస్తున్నాం. మహిళలను గౌరవించేలా కెజి టు పిజి కరిక్యులమ్ లో మార్పులు తెస్తున్నాం. మహిళలను కించపర్చే సినిమాలను సైతం రిలీజ్ కాకుండా అడ్డుకోవాలన్నదే తమ అభిమతం. సీడాప్ ద్వారా ఇస్తున్న శిక్షణా కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

ప్రస్తుతం నర్సింగ్ విద్యను అభ్యసిస్తూ విదేశాలకు వెళ్లాలనుకునే యువతకు మీరు టార్చ్ బేరర్లుగా నిలవాలి. విదేశీ భాషలకు సంబంధించిన పరీక్ష కేంద్రాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ తెలిపారు. జర్మనీలో ఉద్యోగాలు సాధించిన నర్సింగ్ విద్యార్థులను లోకేష్ సన్మానించి, వారి వృత్తికి ఉపయోగపడేలా ట్యాబ్స్ అందజేసారు.

రూ.2.8లక్షల ఉద్యోగం...కలగా ఉంది

బిఎస్సీ నర్సింగ్ కోర్సు చదివిన తాము స్థానిక ఆసుపత్రుల్లో నెలకు 15వేల నుంచి రూ.20వేల జీతానికి పనిచేసే వాళ్లం. సీడాప్ ద్వారా శిక్షణ తర్వాత నెలకు రూ.2.8లక్షల శాలరీతో జర్మనీలో ఉద్యోగం లభించడం తమకు కలగా ఉందని జర్మనీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు భావోద్వేగానికి గురయ్యారు. సీడాప్ ద్వారా శిక్షణ పొంది జర్మనీలో ఉద్యోగాలు సాధించిన 14మంది యువతీయువకులతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. వీరిలో 9మంది నిరుపేద ఎస్సీలు కాగా, ముగ్గురు బి.సిలు ఉన్నారు. విదేశీ ఉద్యోగాలు పొందిన వారు మంత్రి లోకేష్ ఎదుట తమ మనోభావాలను తెలియజేస్తూ... తాము ప్రైవేటు కన్సల్టెన్సీల వద్ద ఇదే ఉద్యోగాల శిక్షణ కోసం సంప్రదిస్తే 8లక్షల వరకు అడిగారు. అంత డబ్బు భరించే స్థోమత మా కుటుంబాలకు లేదు. సీడాప్ ద్వారా ఒక్కరూపాయి తీసుకోకుండా 8నెలలపాటు ఎ1 నుంచి బి2 వరకు జర్మన్ భాషల్లో శిక్షణ ఇచ్చి, ఉద్యోగం వచ్చేలా చేశారు. వివిధ కారణాల వల్ల తొలిప్రయత్నంలో ఫెయిలైన వారికి సైతం మళ్లీ శిక్షణ ఇచ్చి పాసయ్యేలా చేశారు. జర్మనీ వెళ్లాక మా జీవితాలు మారిపోబోతున్నాయి.

తమ కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ చేసిన సహాయాన్ని జీవితంలో మరువబోమని వారు పేర్కొన్నారు. దీనికి మంత్రి లోకేష్ స్పందిస్తూ... కూటమి ప్రభుత్వం ద్వారా శిక్షణ పొంది విదేశాల్లో ఉద్యోగాలు పొందిన ఒక్కొక్కరు పదిమంది జర్మనీలో ఉద్యోగాలు సాధించేలా గైడెన్స్ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడాప్ ఛైర్మన్ గునిపాటి దీపక్ రెడ్డి, ఎపి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి గణేష్ కుమార్, స్కిల్ ఇంటర్నేషనల్ యాక్టివిటీస్ సలహాదారు సీతాశర్మ, సీడాప్ సిఇఓ పి.నారాయణస్వామి, సీడాప్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కె.శ్యామ్ ప్రసాద్, సీడాప్ స్టేట్ మిషన్ మేనేజర్ ఎల్.ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక సీఎం కారుకు జరిమానా.. 50 శాతం డిస్కౌంట్‌తో చెల్లింపు

మొదటిపేజీ తరువాయి
ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రయాణించే వాహనంపై మొత్తం ఏడు ట్రాఫిక్ ఉల్లంఘనలు నమోదయ్యాయి. వాటిలో సీటు బెల్టు ధరించనందుకు ఆరుసార్లు, అతివేగం కారణంగా ఒకసారి చలానా విధించారు. అయితే, ముఖ్యమంత్రి వాహనానికి జరిమానా ఉన్నప్పటికీ చెల్లించలేదంటూ సామాజిక మాధ్యమాల్లో చర్చ జరిగింది.

దీనితో ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది స్పందించి, రాయితీ పథకం ద్వారా చలానా చెల్లించారు. రాయితీ మినహాయించి రూ. 8,750 చెల్లించారు.ట్రాఫిక్ చలానాల రాయితీ పథకాన్ని ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 19 వరకు ప్రభుత్వం ప్రకటించింది. జరిమానాకు గురైన వాహనదారులు 50 శాతం చెల్లిస్తే మిగిలిన మొత్తాన్ని మాఫీ చేస్తామని తెలిపింది. ఈ రాయితీ పథకం ద్వారా ఇప్పటివరకు రూ. 40 కోట్లు వసూలయ్యాయని రాష్ట్ర ప్రభుత్వం అధికారులు వెల్లడించారు.

## స్మార్ట్ ఫోన్లు వచ్చాక లఘు చిత్రాలకు పెరిగిన ఆదరణ: మంత్రి నిమ్మల

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా రామానాయుడు మీడియాతో మాట్లాడారు.నేటి యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను, కొత్త ఆలోచనలను వెలికి తీసేందుకు లఘుచిత్రాలు దోహదపడుతున్నాయని ఉద్ఘాటించారు. సాంకేతిక పరిజ్ఞానం తోడవడంతో ఎన్నో అద్భుత లఘు చిత్రాలను ఆవిష్కరిస్తున్నారని చెప్పుకొచ్చారు. లఘు చిత్రాల ద్వారా కొత్త దర్శకులతో పాటు, నటీనటులు తమ ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు.

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పాలకొల్లు నుంచి దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ, అల్లు రామలింగయ్య, అనంత శ్రీరామ్, రేలంగి నరసింహారావు ఇలా ఎందరో కళాకారులు రాణించారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## జగన్ అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి
పిఠాపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కాకినాడ జిల్లాకు మొత్తం 23,359 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటికే 19,385 మెట్రిక్ టన్నులను సొసైటీల ద్వారా రైతులకు పంపిణీ చేశామని ఆయన గణాంకాలతో సహా వివరించారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరకు యూరియాను అమ్ముకొని రైతులను దోచుకున్నారని వర్మ ఆరోపించారు. ఇప్పుడు తమ కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎమ్మార్పీ రేటుకే యూరియా అందుతుంటే, ఆ వాస్తవం జగన్‌కు కనిపించకపోవడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. 2019 నుంచి 2024 వరకు రైతులకు పూర్తిస్థాయిలో యూరియాను అందించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు.గతంలో ధాన్యం అమ్మిన రైతులకు ఏడాది గడిచినా డబ్బులు చేతికి రాని దుస్థితి ఉండేదని వర్మ గుర్తుచేశారు. కానీ, ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించాక, నెల రోజుల్లోనే అన్నదాతల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తూ రైతు పక్షపాతి అని నిరూపించుకున్నారని ఆయన పేర్కొన్నారు.

## లిక్కర్ కేసు... ముగ్గురికి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన ఏసీబీ కోర్టు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ31గా ఉన్న ధనుంజయ్ రెడ్డి, ఏ32గా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, ఏ33గా ఉన్న బాలాజీ గోవిందప్పలకు ఏసీబీ కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. ఒక్కొక్కరు రూ. లక్ష చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. దీంతో పాటు, ముగ్గురి పాస్‌పోర్టులను కోర్టుకు అప్పగించాలని షరతు విధించింది.మరోవైపు, ఇదే కేసులో రిమాండ్‌లో ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ నెల 11వ తేదీన తిరిగి అధికారుల ఎదుట లొంగిపోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.లిక్కర్ స్కామ్ కేసులో సిట్ అధికారులు జులై 20న మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. అప్పటి నుంచి ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

రెండుసార్లు రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా, కోర్టు వాటిని తిరస్కరించింది. ఈ నేపథ్యంలో, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎంపీగా తన ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉందని ఆయన కోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం మధ్యంతర బెయిల్‌కు అంగీకరించింది.

## అసెంబ్లీకి రాకపోతే ఉప ఎన్నికలే..

మొదటిపేజీ తరువాయి
"అసెంబ్లీ నిబంధనల ప్రకారం 10 శాతం, అంటే కనీసం 18 స్థానాలు గెలిచిన పార్టీకే ప్రతిపక్ష హోదా లభిస్తుంది. ఈ సాధారణ విషయం తెలిసినప్పటికీ జగన్ అనవసరంగా పట్టుబడుతున్నారు" అని వ్యాఖ్యానించారు. చట్టసభలకు వరుసగా 60 రోజుల పాటు సభ్యులు గైర్హాజరైతే, వారి సభ్యత్వం వాటంతట అదే రద్దవుతుందనే నిబంధనను ఆయన గుర్తుచేశారు. తాను డిప్యూటీ స్పీకర్‌గా, వైసీపీ సభ్యులు సభా కార్యకలాపాల్లో పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

"వారు సభకు రాకుండా, ఉప ఎన్నికలనే కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. అదే వారి ఉద్దేశమైతే మేం చేయగలిగిందేమీ లేదు. పులివెందులకు ఉప ఎన్నిక ఖాయం" అని రఘురామకృష్ణరాజు అన్నారు. వారి నిర్ణయం వల్ల పులివెందుల వంటి నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని ఆయన పరోక్షంగా సూచించారు.

## వైద్య కళాశాలల ప్రయివేటీకరణకు చంద్రబాబు పచ్చజెండా

మొదటిపేజీ తరువాయి
వందలాది మంది నిరుపేదల వైద్య విద్య కలను సాకారం చేయడంతో పాటు, ఎక్కడికక్కడ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందాలన్న సంకల్పంతో ఏకంగా 17 వైద్య కళాశాలలను ప్రభుత్వ రంగంలో నిర్మాణం చేపట్టారు. అందులో భాగంగానే 5 మెడికల్ కాలేజీలు కూడా ప్రారంభం కాగా.. మరో 5 మెడికల్ కాలేజీలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఇంకో 7 కాలేజీలను ఈ ఏడాది ప్రారంభమయ్యేలా కార్యాచరణ కూడా రూపొందించాం.

పేదవాడికి ఉచిత వైద్యం దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం:

ప్రభుత్వ రంగంలో నిర్మాణం పూర్తిచేసుకున్న, సిద్ధంగా ఉన్న మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రభుత్వం ప్రయివేటీకరణ పేరుతో చంపేస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మా ప్రభుత్వ హయాంలో పేదరోగి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే... వైద్యంతో పాటు మందులు, అవసరమైన వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా అందేవి. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వమే అన్ని వసతులు కల్పిస్తే... ఇవాళ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో వైద్య కళాశాలలను ప్రయివేటీకరణ చేస్తే... ఆ ఆస్పత్రులకు వచ్చే పేద రోగులు కన్సెల్టెన్సీతో పాటు మందులు, సీటీ, ఎమ్మారై స్కాన్ లాంటి వైద్య పరీక్షలకూ మందులు కట్టుకోవాల్సిన దుస్థితి. ఆపరేషన్ చేయాల్సి వస్తే అది ఆ పేదరోగుల మీద మరింత భారం పడి.. అప్పుల పాలయ్యే పరిస్థితి. ఈ పాపం కూటమి ప్రభుత్వానిదే. వైద్యం పేరుతో పేదవాడి నడ్డి విరిచి సొమ్ము చేసుకోవాలనుకునే దుస్థితికి ఈ ప్రభుత్వం తీసుకువస్తోంది. దేశచరిత్రలో ఏ ముఖ్యమంత్రీ, ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా తన ఐదేళ్ల పాలనలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం ద్వారా జగన్మోహన్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. ఇలా ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేస్తున్న వైద్య కళాశాలల ద్వారా 50 శాతం సీట్లను ఉచితంగా అందించాలని, మరో 50 శాతం సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్ ద్వారా... ప్రపంచశ్రేణి ప్రమాణాలతో ఆయా వైద్య కళాశాలల నిర్వహణ పక్కాగా చేయడానికోసం భర్తీ చేసే విధానాన్ని తీసుకొచ్చాం. అలాంటిది ఇప్పుడు మొత్తం కాలేజీలను ప్రయివేటీకరణ చేయడం వలన నామమాత్రంగా కొన్ని సీట్లను ఉచితంగా కేటాయించి, మిగిలిన వాటన్నింటినీ కోట్లాది రూపాయలకు అమ్ముకోవడానికే ప్రయివేటీకరణకు తెరతీశారు.

దీని ద్వారా కూటమి ప్రభుత్వం వైద్య విద్యను అభ్యసించాలన్న అర్హులైన పేదల కోరికను నిలువునా పాతరేసింది. ప్రతీ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి పెద్ద సంఖ్యలో భూమిని సేకరించడంతోపాటు రూ.500 కోట్ల బడ్జెట్ ను కాలేజీ నిర్మాణానికి కేటాయిస్తే... అలాంటి ఖరీదైన మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేయడం ద్వారా ఉచిత వైద్యాన్ని బిజినెస్ మాడ్యూల్ లో చూపిస్తూ వారికి వైద్యాన్ని దూరం చేస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై మరొక్కసారి పునరాలోచన చేయాలి. దీనిపై జగన్మోహన్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి. ప్రయివేటైజేషన్ పేరుతో పేదవాడి ఆరోగ్యాన్ని పణంగా పెట్టి మీరు చేస్తున్న వ్యాపారాన్ని భవిష్యత్తులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చిన ఆ నిర్ణయాన్ని రద్దు చేయడం ఖాయం.

ప్రజల్లో మంచి పేరు చెరిపేయాలన్న దుర్భిద్ధితోనే..

కోట్లాది మంది ప్రాణాలు కాపాడిన ఆరోగ్యశ్రీ అనే గొప్ప పథకం దివంగత నేత డాక్టర్ వైయస్.రాజశేఖర రెడ్డి హయాంలో పురుడుపోసుకుని దేశానికే రోల్ మోడల్ గా నిలిచింది. అలాంటిది ఈ పథకాన్ని ప్రజలకు దూరం చేసే పనిలో ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో 3257 చికిత్సా విధానాలు, రూ.25 లక్షల వరకు చికిత్స వ్యయంతో రాష్ట్రంలో ఉన్న 90 శాతానికి పైగా కుటుంబాలు ఆరోగ్యశ్రీ ని వినియోగించుకునే పరిస్థితి నుంచి... ఇవాళ అసలు ఆరోగ్యశ్రీ అమలవుతుందా ? లేదా ? అన్న పరిస్థితుల్లోకి ప్రజలను కూటమి ప్రభుత్వం నెట్టివేసింది. జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కింద రూ.3600 కోట్లు ఏడాదికి ఖర్చు చేస్తూ .. ఆరోగ్యశ్రీ పథకాన్ని అద్భుతంగా అమలు చేశాం. అలాంటి దాన్ని రద్దు చేసి...ఇన్సూరెన్స్ మాడ్యూల్ ద్వారా ఏ విధంగా పేద రోగులకు న్యాయం చేస్తారు. మీరు చెబుతున్న లెక్కల ప్రకారం రూ.5వేల కోట్లు కంటే ఎక్కువ ఖర్చయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అంటే ఆరోగ్యశ్రీ కంటే అదనంగా చూపిస్తున్న రూ.1500 కోట్లు ఎవరి జేబులోకి వెళతాయి. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు రూ.4వేల కోట్ల వరకు చెల్లించాల్సి ఉండగా.. కేవలం 600 కోట్లు మాత్రమే చెల్లించి వాటిని గాలికొదిలేశారు. దీంతో నెట్ వర్క్ ఆసుపత్రులు రోగుల వైద్యానికి నిరాకరిస్తుండటంతో పేద రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోంది. వైద్య ఆరోగ్యరంగంలోనూ, ఆరోగ్యశ్రీలోనూ ఏ పని చేసినా...ఆ పేరు ప్రఖ్యాతలు దివంగత రాజశేఖర్ రెడ్డికి, మా నాయకుడు జగన్మోహన్ రెడ్డికి మాత్రమే మంచి పేరు వస్తుంది.. దాన్ని ప్రజల నుంచి చెరిపేయాలన్న దురాలోచనతోనే మీరు ఈ పనులన్నీ చేస్తున్నారు.వైద్య ఆరోగ్య రంగంలో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన జగన్మోహన్ రెడ్డి, అందులో భాగంగా ప్రజలకు గ్రామ స్థాయిలో గొప్ప సేవలు అందించాలన్న తపనతో 10032 డాక్టర్ వైయస్సార్ విలేజీ క్లినిక్స్ నిర్మించారు. వీటితో పాటు అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రులను నాడు-నేడు ద్వారా రూపురేఖలు మార్పు చేశారు. ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల పరిధిని కూడా పెంచారు. జీరో వేకెన్సీ పాలసీతో వైద్యఆరోగ్యశాఖలో వైద్యుల కొరత లేకుండా భర్తీ చేయడంతో పాటు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తో ప్రతి ఇంటికి వైద్యులను పంపించి చికిత్స అందించాం.

ప్రయివేటీకరణను కచ్చితంగా రద్దు చేస్తాం

అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్న తపనతో నూతనంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మాణాలను చేపడితే వాటన్నింటినీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇవాళ నీరుగార్చుతోంది. ఇన్సూరెన్స్ మోడల్ అనేది నూటికి నూరుశాతం ఫెయిల్యూర్ మోడల్. వైద్య ఆరోగ్యరంగంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పుల ద్వారా ప్రజల్లో వైయస్సార్, జగన్మోహన్ రెడ్డిగారికున్న మంచి పేరును చెరిపేయాలన్న కుట్ర, తమ వారికి కట్టబెట్టాలన్న దురుద్దేశ్యంతోనే చంద్రబాబు ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కాలేజీల ప్రయివేటీకరణ, ఆరోగ్యశ్రీని ఇన్సూరెన్స్ విధానంలోకి మార్చాలన్న ప్రయత్నం చేస్తోంది. తద్వారా ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి సొమ్ము చేసుకునే స్కామ్ కి పాల్పడుతున్నారని విడదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా ప్రయివేటీకరణ నిర్ణయాన్ని రద్దు చేసి, ప్రభుత్వ రంగంలోనే మెడికల్ కాలేజీలు కొనసాగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఎంపీ నిధులతో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంపీ అంబికా, ఎమ్మెల్యే శ్రావణి

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



ఆగస్టు 15వ తేదీన పాఠశాల ఉపాధ్యాయులు తాగునీటి సమస్య గురించి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకు రాగా, వెంటనే స్పందించి కేవలం 20 రోజులలోనే ఈ తాగునీటి సమస్యకు పరిష్కరంగా ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఎంపీ లాడ్స్ నుండి నిధులు మంజూరు చేసారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విద్యార్థుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని, ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా రూ. 5 లక్షల రూపాయలను మంజూరు చేసి ఆధునిక సాంకేతికతతో కూడిన ఆర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు కూడా పాఠశాలలో వంట చేయడానికి, త్రాగడానికి బోరు నీటిని ఉపయోగించడం దయనీయమని భావించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యార్థినీల తాగునీటి సమస్యను పరిష్కరించారు. శనివారం స్వయంగా పాఠశాలకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి వెళ్లి ఆర్.ఓ వాటర్ ప్లాంట్ను ప్రారంభించి, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు. విద్యార్థుల సమస్యలు, వారి అవసరాలను తెలుసుకుని ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సూత్రాలు పాటించాలి
### -166 మందికి గుండె, కంటి పరీక్షలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



క్రమం తప్పకుండా వ్యాయామం, సరైన ఆరోగ్య సూత్రాలను పాటించడం వల్ల గుండె, కంటిని కాపాడుకోవచ్చని వైద్యులు సూచించారు. వాసవ్య మహిళా మండలి విప్రో కేర్స్ సహకారంతో శనివారం కుషాల్ హెల్త్ కేర్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత గుండె, కంటి ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 166 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. సందర్భంగా వైద్యులు కిషోర్, వెంకటరమణ నాయక్, వెంకటరమణ మాట్లాడుతూ, గుండె జబ్బుల నివారణకు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, బరువు అదుపులో ఉంచుకోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం, తగినంత నిద్ర ,మంచి ఆహారం , క్రమం తప్పకుండా వ్యాయామం వంటివి చేయాలని వివరించారు. డాక్టర్ కిషోర్ కంటికి సంబంధించి కూరగాయలు, పండ్లు ఎక్కువ తీసుకోవాలని, సెల్ ఫోన్, టీవీ ఎక్కువ చూడకుండా ఉండటం వల్ల కంటిని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్ కుమార్,కుషాల్ హెల్త్ కేర్ క్లినిక్ వైద్యులు సల్మా, మిజ్బా, సిబ్బంది రాధమ్మ, కృష్ణవేణి , మల్లీశ్వరి, శోభన,సువర్ణ, శిరీష, లలిత తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలకు ఘనంగా సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించబడిన ఉత్తమ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సన్మానించారు. హిందూపురం మండలంలో పనిచేస్తున్న జిల్లా స్థాయి అవార్డు పొందిన ఉపాధ్యాయురాలు విజయ రాణి, మేళాపురం పాఠశాల ఉపాధ్యాయురాలు షమీం తాజ్, మేళాపురం ఎస్సీ కాలనీ పాఠశాల ఉపాధ్యాయురాలు విజయ మార్గవి, కేశవమూర్తి జడ్పీహెచ్ఎస్ పూలకుంట, నాగరాజు జడ్పిహెచ్ఎస్ సంతేబిదనూరు, నందిని ఎం.ఐ.ఎస్, పాండు పి.టి.ఐ అవార్డు గ్రహీతలను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎంఈఓలు ఎస్ గంగప్ప, ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయ సంఘం నాయకులు నారాయణస్వామి, జిహెచ్ బాబు, చెన్నకేశవులు, గోపాల్ ,బాలా నారాయణస్వామి, నాగమణి, లీలావతిలు అవార్డు గ్రహీతలను సన్మానించారు. అవార్డు గ్రహీతలను ఆదర్శంగా తీసుకొని ఇతరులు కూడా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు విద్యార్థుల,తల్లితండ్రులతో సత్సంబంధాలు కలిగి బోధనను అందించాలని ఎంఈఓ గంగప్ప కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ శివకుమార్, ఉపాధ్యాయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేలేరుపాడు లో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవాలు

ప్రజాభూమి, వేలేరుపాడు



వేలేరుపాడు మండలంలో పలు గ్రామాలలో కొలువుతీరిన గణనాథులను ,శనివారం మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, డప్పు డాన్సుల మధ్య ఊరేగింపుగా తీసుకువెళ్లి, పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనాలు చేశారు. ఈ విధంగా వేలేరుపాడు, జగన్నాధపురం, ఎర్రబోరు, శివకాశి పురం, భూదేవిపేట తదితర గ్రామాలలో 9 రోజులు పాటు మండపాలలో నిత్య పూజలు చేపించుకున్న గణనాధులను, భక్తిశ్రద్ధలతో నిత్య కైంకర్యాలు సమర్పించి, అనంతరం అదే స్ఫూర్తితో అన్న సమారాధనలు నిర్వహించిన భక్తజనులు, శనివారం గణనాధులను పలు వాహనాల్లో ఊరేగించి, రుద్రంకోట లోని పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాలు ఆయా ఆలయ కమిటీలు పర్యవేక్షణలో ను, పోలీసుల బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో పూర్తి చేశారు.

## ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం..!

ప్రజా భూమి, చంద్రగిరి:

చంద్రగిరి మండలం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చంద్రగిరి మండల విద్యాశాఖ తరపున ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులు క్లస్టర్ హెడ్మాస్టర్ శారదా మరియు మండలంలోని అందరూ ఉపాధ్యాయులు హాజరైనారు.ఈ కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణ దేశంలోని విద్యా వ్యవస్థకు చేసిన సేవలను మరియు దేశానికి చేసిన సేవలను గురించి వక్తలు మాట్లాడడం జరిగింది. మండలంలో 12 మంది ఉపాధ్యాయులను సన్మానం చేయడం జరిగింది.అంతేగాక జిల్లాస్థాయి సన్మాన గ్రహీతలైన రామిరెడ్డి, వెంకటనాగులు, మురుగయ్య, శైలజ లకు మరియు మండల విద్యాశాఖ అధికారులు లలిత కుమారి, భాస్కర్ బాబులకు కూడా ఈ సందర్భంగా సన్మానం చేయడం జరిగింది.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: డాక్టర్ కందుల నాగరాజు

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



తనకు ప్రజల సంక్షేమమే ముఖ్యమని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు.పుష్పవతి అయిన ఇద్దరు అమ్మాయిలకు టూ టౌన్ సీఐ ఎర్రం నాయుడు చేతుల మీదుగా వెండి పట్టీలు, పట్టు చీరలు, పసుపు కుంకుమ అందజేశారు.

వీరిలో 32 వ వార్డు అల్లిపురం ఎల్లపు వారి వీధి ప్రాంతానికి చెందిన లలిత, 33 వ వార్డు, ఎంజీఎం స్కూల్ సమీపంలో గల కె.వరలక్ష్మి ఉన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూకే ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టడం జరిగిందన్నారు.పేద విద్యార్థులకు, వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ఇలా ఎంతోమందికి తన పరిధి మేరకు సహాయం చేస్తూ వస్తున్నానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కృష్ణ, శ్రీను, ఆది, పాడి రమేష్, మల్ల శీను, మణికుమారి, సిపిఐ బుజ్జి, కుమారి, జానకి, కాంగ్రేగుల అప్పారావు, కేదార్నాథ్ బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ నగరాలు వెల్ఫేర్ అండ్ డవ్ లప్ కార్పొరేషన్ డైరెక్టర్ గా మజ్జి సోమేష్

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



ఏపీ నగరాలు వెల్ఫేర్ అండ్ డవ్ లప్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రముఖ గుత్తే దారుడు,టీడీపీ సీనియర్ నాయకులు మజ్జి సోమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటన ద్వారా ఉత్తర్వులు జారిసేసింది. పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం నగరాల వీధిలో నివాసం ఉంటున్న మజ్జి సోమేష్ జీవీఎంసీ 61వ వార్డ్ టీడీపీ అధ్యక్షులు గా కొనసాగుతున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు, నిస్వార్ధ పరుడైనా మజ్జిసోమేష్ నియామకంపట్ల వార్డ్ తెదేపా శ్రేణులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఎన్నికపట్ల అభిమానులు,కూటమి నేతలు,స్నేహితులు,బంధువులు మజ్జి సోమేష్ కు అభినం దనలు, శుభాకాంక్షలు తెలియజేసారు. తనకు ఈ పదవి వచ్చే విదంగా కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగణబాబుకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## మార్టేరు పుంత వీధి వినాయకుడు నిమజ్జనం
### లడ్డు పాడుకున్న సుబ్బన్న రెడ్డి.

పెనుమంట్ర ప్రజాభూమి ప్రతినిధి



మార్టేరు పుంత వీధిలో ఖండవిల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ సందులో చిర్ల విజయ రామరెడ్డి( పోలీస్ బిల్డింగ్) ముందు ప్రతిష్టించిన వినాయకుని శనివారం భారీగా ఊరేగించి నిమజ్జనం చేశారు. స్వామివారి లడ్డును ఖండవిల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ మరియు నర్సాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి తొమ్మిది వేల రూపాయలకు పాడుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల గణపతి లను ఎప్పుడూ లేని విధంగా వినాయకుని ప్రతిష్ట చేయడం చాలా అభినందించారు.ఎప్పుడూ కూడా మన వీధిలో ఏ కార్యక్రమం జరిగినా ట్రస్ట్ తరఫున నా సపోర్టు ఎప్పుడూ ఉంటదని అయన తెలిపారు. చిన్న లడ్డు అయినా సరే ప్రసాదానికి విలువ ఇచ్చి ఆయన లడ్డు పాడుకున్నారు. బాలగణపతి లచే శ్రీ లక్ష్మీ గణపతి కమిటీ సభ్యులు బాణసంచాతో తీన్మార్ డప్పులతో ఊరేగించి నిమజ్జనం చేశారు. అలాగే పదకొండు రోజులు నిత్య పూజలు చేసిన నాని పంతులు కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.శుక్రవారం సాయంత్రం నలభై మంది బాల గణపతి విద్యార్థులు లచే కమిటీ పూజా సామాగ్రి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు.అలాగే కమిటీ సభ్యులకు, దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## "బేటీ బచావో - బేటీ పడావో" పై విద్యార్థినులకు అవగాహన..!

ప్రజాభూమి,చంద్రగిరి :



పదవ తరగతి విద్యార్థినులకు "సంకల్ప్ కార్యక్రమం" లో భాగంగా పది రోజుల ప్రత్యేక అవగాహన శిబిరం శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల హై స్కూల్లో 6వ నుండి 10వ తరగతి విద్యార్థినులకు "బేటీ బచావో %-% బేటీ పడావో" ప్రాముఖ్యతను వివరించే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పి. ఆర్.ప్రదీప హాజరై మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, వ్యక్తిగత %ు% రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం, బాలల అక్రమ రవాణా, బాలల దుర్వినియోగం, అలాగే "గుడ్ టచ్ %-% బ్యాడ్ టచ్" అంశాలపై విద్యార్థినులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. కార్యక్రమానికి చంద్రగిరి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ టాటా బాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్, మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్ వారి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం వాసవి క్లబ్స్ మార్కాపురం మరియు శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని వారి సంయుక్త ఆధ్వర్యములో గతనెలలో ఆపరేషన్లు చేపించిన పేషెంట్స్ అందరికీ ప్రెస్ క్లబ్ నందు ఈరోజున కంటి పరీక్షలు జరిపి వారికి అవసరమయిన కళ్ళ అద్దాలు, చుక్కల మందులు, మందులు ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమమునకు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, జోన్ చైర్పర్సన్ కందూరి రవికుమార్, వాసవి విజన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, శంకర నేత్రాలయ చలపతిరావు , గురుస్వామిగారు (ఆప్తానికి ఆఫీసర్), శ్రీనివాస్ ( ఫార్మాసిస్ట్) పాల్గొనడం జరిగినది.

## బిజెపి లంకా దినకర్‌కు వినతి పత్రం అందజేసిన జిల్లా సాధన కమిటీ సభ్యులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జిల్లా " కోరుతూ సీఎం చంద్రబాబుకు లేఖ : 20 సూత్రాల లంకా దినకర్.జిల్లాల పునర్ విభజనలో "నల్లమల మార్కాపురం జిల్లా" పేరుతో నూతన జిల్లా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి లేఖ పంపినట్లు " 20 సూత్రాలు పథకం అమలు విభాగం చైర్మన్, బీజేపీ నాయకులు లంకా దినకర్ తెలిపారు.రాష్ట్ర సచివాలయం లోని తన కార్యాలయంలో మార్కాపురం జిల్లా సాధనసమితి ప్రతినిధులకు ఆ లేఖ చూపుతూ పశ్చిమ ప్రకాశం ప్రాంత అభివృద్ధిపై చర్చించారు. ప్రకాశం జిల్లాలో ఒంగోలు ప్రాంతానికి చెందిన తాను మార్కాపురం జిల్లా ఏర్పాటు అవసరాన్ని బలంగా కోరుతున్నట్లు లంకా దినకర్ తెలిపారు.

నూతన మార్కాపురం జిల్లాలో నల్లమల అడవులు, కంభం చెరువు, త్రిపురాంతకం దేవాలయం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో చర్చించ నున్నట్లు తెలిపారు.సమితి ప్రతినిధులు న్యాయవాది చెన్ను శివప్రసాదరావు, జీవీ రమణా రావు, కాటమాల చెన్నకేశవులు,మన్నెపల్లివెంకటేశ్వర్లు, సామాజిక ఉద్యమ నాయకులు వేల్పూరిశ్రీనివాసరావు, గిద్ద శ్రీనివాస నాయుడు వున్నారు.

## మిషన్ శక్తి ప్రత్యేక అవగహన కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం



జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు వెదికారిలా అదికారి క్రిమతి ఎస్. సువర్ణ ఆ్వర్యంలో 10 రోజుల పాటు స్త్రీలపై జరిగే అఘాయ్యిలకు గాను మిషనశక్తికి సంబందిం చా సంకల్ప ంగ్రాం నందు అత్వకమైన అవగాహన సదపు కార్యక్రమంలో భాగంగా ఆది 6-9-255 ముర్కపురం , వేముల కోట గ్రామం నందు జడ్పీహెచ్ఎస్ స్కూల్ఒంతికల తో మరియు గ్రామపులైన మహిళలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో వ్నెన్నాయిరు సి.డి పి.ఓ హెచ్ .పద్యవతి, సధా ఓం ఓ ఎస్ ఓ (త్రిగల్ కొకిలత) శ్రీమతి స్పందన, సంపర్ వైజర్ పి. అరుణ కుమారి, తదితరులు పాల్గొన్నాడమైనది.

## చంద్ర గ్రహణం కారణంగా నేడు సాయంత్రం గండి క్షేత్రం ఆలయం మూసివేత
### - గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య

ప్రజాభూమి, చక్రాయపేట



చంద్ర గ్రహణం కారణంగా గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయాన్ని ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి మూసి వేస్తున్నట్లు గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య, గండి ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ లు తెలిపారు. తిరిగి 8వ తేది సోమవారము తెల్లవారుజామున సంప్రోక్షణ చేసి ఉదయం 5 గంటల నుండి ఆలయము తెరచి సుప్రభాతం, పుణ్యాహవాచనం, ఆలయ శుద్ధి, స్వామివారి పంచామృత అభిషేకం, స్వామివారి ఆరాధన నివేదన చేసిన అనంతరం ఉదయం 7 గంటల నుండి భక్తులకు శ్రీ వీరాంజనేయ స్వామి సర్వదర్శనం ప్రారంభం అవుతుందని తెలిపారు. గ్రహణ సమయములో కుంభరాశిలో శతభిషం, పూర్వభద్రా నక్షత్రాలలో సంభవించును. కావున వీరు గ్రహణ అనంతరము చంద్రగ్రహణ శాంతి చేసుకోవాలి. వీరు గ్రహణాన్ని చూడకూడదని సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు.

## 'పురం' జిల్లా ప్రభుత్వాసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం
### -ఆసుపత్రి అభివృద్ధి, పార్కింగ్, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి
### -అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ పేర్కొన్నారు. శనివారం హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామని, రోగులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోగులకు తక్షణ వైద్యసేవలు అందించేందుకు డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పనిచేయని సిబ్బందిని తొలగించి కొత్తవారిని నియమించాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ అవసరాన్ని బట్టి కొత్త నియామకాలు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, పార్కింగ్ వద్ద కూడా డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేసి రోగులకు ఆసుపత్రిలో లభించే సదుపాయాల సమాచారం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. బ్లడ్ బ్యాంక్‌లో రక్తనిధి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని, రోగులకు అవసరమైన అన్ని మందులు ఆసుపత్రిలో నిల్వలో ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి ఓపి కేంద్రాల వద్ద వీడియో డిస్ ప్లే బోర్డులు, షెడ్లు ఏర్పాటు చేయాలని, ఆసుపత్రిలో ఎలక్ట్రిక్ పనులు సక్రమంగా చేసి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. అంతకు ముందు ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపీ చీటీల విభాగాన్ని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ప్రారంభించారు. అనంతరం మీడియాతో కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూ, హిందూపురం ఆసుపత్రిలో రోగుల రద్దీ అధికంగా ఉంటుందని, ముఖ్యంగా సీజనల్ వ్యాధుల సమయంలో మరింత రోగులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఆసుపత్రి పనులను స్ట్రీమ్‌లైన్ చేసి, మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. డిసెంబర్ నాటికి ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుని, డాక్టర్ల కొరతను తక్షణమే పరిష్కరించి రోగులకు సేవలందేలా చూస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి పార్కింగ్ సదుపాయాలపై సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. అలాగే హిందూపురంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని సందర్శించి అక్కడ నిర్మాణంలో ఉన్న ఇండోర్ షటిల్ స్టేడియం పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బి.ఎస్. విద్యాసాగర్, బి. బాలాజీ, సి.అన్నపూర్ణ, శ్రీనివాస్ నాయుడు, వి.శ్రీదేవి, టి.ఎస్. ప్రభు కుమార్, బి. మధుసూదన్, ఎం. శ్రీదేవి, డీఎం అండ్ హెచ్ఓ ఫిరోజా బేగం, ఆసుపత్రి సూపరింటెండెంట్ సి. అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా, అంతరాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్టులతో పటిష్టమైన నిఘా పెట్టాలి

**ఎరువుల లభ్యత సరఫరాలపై వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్**

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఆంధ్ర తెలంగాణ ప్రాంతమైన జీలుగుమిల్లి అంతరాష్ట్ర చెక్పోస్ట్ వద్ద ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. ఎరువులు తరలిపోకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు 24 గంటలు పర్యవేక్షించే విధంగా చేశారు. ఇప్పటికే జీలుగుమిల్లి మండలంలో లక్షలాది రూపాయల ఎరువులను బ్లాక్ మార్కెట్కు తరలిపోకుండా జిల్లా విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేశారు.ఏలూరు జిల్లా నుండి ఎరువులు ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా జిల్లా, అంతరాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటుచేసి పటిష్టమైన నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎరువుల లభ్యత, సరఫరాలపై శనివారం కలెక్టరేట్ నుండి సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు నిల్వలు ఉన్నాయ న్నారు. జిల్లాలోని సొసైటీ లకు, డీలర్లకు రానున్న వారానికి అవసరమైన యూరియా, ఇతర ఎరువులను సరఫరా చేయడం జరిగిందని, వాటిని రైతుల అవసరాలకు తగిన విధంగా పంపిణీ చేయాలని, ఎరువుల పంపిణీలో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలో ప్రస్తుత ఎరువుల నిల్వలు, రానున్న వారానికి అవసరమైన ఎరువుల వివరాలను మండల వ్యవసాయాధికారి వారీగా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు నిల్వలు ఉన్నాయని, రైతులు ఈ విషయంలో ఎటువంటి భయాందోళనలు పడకుండా, ఎరువులను పెద్దమొత్తంలో నిల్వలు ఉంచుకోకుండా ఉండేలా వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలోని అన్ని సొసైటీలలో కనీస ఎరువుల నిల్వలు ఉండేలా చూడాలన్నారు. . ప్రైవేట్ డీలర్ల వద్ద పెద్దమొత్తంలో యూరియా నిల్వలు లేకుండా ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఎరువుల సరఫరాలో ఎక్కడైనా లోపాలు జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా,డి సి వో శ్రీనివాస్, మార్క్ ఫెడ్ అధికారులు, మండల వ్యవసాయాధికారులు, టెలీకాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## మమ్ములను చల్లగా దీవించి వెళ్లి రావయ్యా ఓ బొజ్జ గణపతి శాసనసభ్యులు బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



చవితి ఉత్సవాలలో అందరి చేత పూజింపబడిన ఓ బొజ్జ గణపతయ్యే మమ్ములను సల్లగా దీవించి వెళ్లి రావయ్యా ఊరేగింపు కార్యక్రమంలో అంటూ పోలవరం శాసనసభ్యులు బాలరాజు పాల్గొన్నారు.జీలుగుమిల్లి కాపుల బజార్లో ఘనంగా నిర్వహించిన గణేష్ విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి వేడుకలు ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి ప్రతీక అని తెలిపారు. పండుగలు సామాజిక సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని, యువతలో సేవా భావం, సమాజ పట్ల బాధ్యత పెరగాలని సూచించారు. ఉత్సవంలో పాల్గొన్న ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్థానిక కమిటీ సభ్యుల కృషిని ప్రశంసించారు.కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,బిజెపి నాయకులు కోలా ధర్మరాజు,కోలా లక్ష్మణ్,జనసేన నాయకులు కోలా మధు,పాలోజి దుర్గా ప్రసాద్,నారగాని నరేంద్ర,చామన శేఖర్,కొట్టే శాంతి కుమార్,అనిల్,సురేష్,రాజేష్ స్థానిక ప్రజలు, యువత, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జెట్టి గురునాథ్ రావు

ప్రజా భూమి ,జీలుగుమిల్లి



వయస్సులో పెద్దవాడైన రెడ్డి చంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాథ్ రావు. జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామానికి చెందిన రెడ్డి చంద్రారెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాథ్ రావు మరియు తాటియాకులగూడెం ఎంపీటీసీ సున్నం సురేష్ స్థానిక ఉప సర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి సంఘ పెద్దలు శనివారం చంద్రారెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పిల్లలను పరామర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, పార్టీ అభిమానులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## కోట "మండలంలో 61 టన్నులు యూరియా నిల్వలు ఉన్నాయి చింతలపూడి డివిజన్ వ్యవసాయ అధికారి- సుబ్బారావు

ప్రజా భూమి, కామవరపుకోట



రైతులు ఆధారపడిన అవసరం లేదని కోట మండలంలో61 పందులు యూరియా నిల్వలు ఉన్నాయనిచింతలపూడి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వై సుబ్బారావు కామవరపుకోట మండల పర్యటనలో చెప్పారు . ఈ సందర్భంగా మండలంలో యూరియా కొరత ఎక్కడ లేదని ప్రస్తుతం సొసైటీల వద్ద యూరియా 31.140 టన్నులు మరియు ప్రైవేటు డీలర్ల వద్ద 29.900 టన్నులు మొత్తం వెరసి 61.040 టన్నులు యూరియా నిల్వలు మరియు అమ్మోనియం సల్ఫేట్ 160.000 టన్నులు నిల్వలు కలవని తెలిపారు.మండలంలో వరి పంట సాగు రైతులు యూరియా గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సరిపడ యూరియా ఎరువులు అన్ని సొసైటీల వద్ద మరియు ప్రైవేటు డీలర్ల వద్ద అందుబాటులో ఉంచుతామని సంచాలకుల వారు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో తడికలపూడి, కామవరపుకోట గ్రామాలలో యూరియా నిలవలను ఆయన పరిశీలించడం జరిగింది. ఆయా సొసైటీ సెక్రటరీలకు మరియు ప్రైవేటు ఎరువులు షాపుల యజమానులకు యూరియా ను వరి పంట సాగు చేసే రైతులకు మాత్రమే ఒకటి నుండి రెండు బస్తాలు యూరియా ఇవ్వాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు మరియు వ్యవసాయ గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

వీరభద్ర కుటుంబానికి అండగా ఉంటా శాసనసభ్యులు- బాలరాజు

మృతి చెందిన వారిని తీసుకురాలేకపోయిన వారి కుటుంబానికి అండగా ఉంటానని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు అన్నారు.జీలుగుమిల్లి మండల కేంద్రానికి చెందిన దార వీరభద్రరావు ఇటీవలే మృతి చెందగా, శనివారం ఆయన ఇంటికి విచ్చేసిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదారుస్తూ, వారి దుఃఖసమయంలో తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రియమైనవారిని కోల్పోవడం కుటుం బానికి ఎప్పటికీ నిండని లోటు. ఈ బాధలో మీకు తోడుగా నిలిచి సహాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది" అన్నారు.ప్రభుత్వ పథకాల ద్వారా కుటుంబానికి అందాల్సిన సాయం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కక్కిరాల ఉపేంద్ర, కక్కిరాల శ్రీనివాస్, జగదీష్తో పాటు కుటుంబ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బుట్టాయిగూడెం సిహెచ్సి లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాభూమి బుట్టాయగూడెం.



బుట్టాయగూడెం సామాజిక ఆసుపత్రిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 5వ తేదీ శుక్రవారం అచ్చియ్యపాలెంకి చెందిన సరియం పెంటయ్య అతని కుమారుడు రాజేష్ , సురేష్ అను వ్యక్తులు అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న వ్యక్తి (తుష్టి రాజు)ని తీసుకువచ్చి ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారని చెప్పారు. చికిత్స పొందుతూ రాజు శనివారం ఉదయం మరణించినట్లు తెలిపారు. తుష్టి రాజు మృతి చెందాడని సమాచారం తెలుసుకున్న సరియం పెంటయ్య, రాజేష్, సురేష్ శనివారం ఉదయం ఆసుపత్రికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ, బుధవారం సాయంత్రం తమ పొలం సమీపంలో తుష్టి రాజు అనారోగ్యంతో, వర్షానికి తడిసి, వణుకుతుండడంతో ఆశ్రయం కల్పించి,,రెండు రోజులు సపర్యలు చేసినట్లు చెప్పారు. ఆ సమయంలో అతను స్పష్టంగా మాట్లాడలేకపోయాడని, తన పేరు తుష్టి రాజు అని, గుబ్బల మంగమ్మ సమీపంలో తమ ఊరు అని చెప్పినట్లు తెలిపారు. అంతకుమించి ఏమీ సమాచారం చెప్పలేకపోయాడని అతని ఆరోగ్య పరిస్థితి మెరుగుపరచటానికి, బుట్టాయగూడెం సామాజిక ఆసుపత్రిలో ఈనెల 5వ తేదీ శుక్రవారం చేర్పించినట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం అల్పాహారం తీసుకువచ్చి అందించి, వెళ్లినట్లు చెప్పారు. కాగా శనివారం ఉదయం ఆసుపత్రి సిబ్బంది ఫోన్ చేసి రాజు మృతి చెందినట్లు సమాచారం తెలిపారని వివరించారు. ఆసుపత్రిలో గుర్తుతెలియని వ్యక్తి మరణించాడన్న సమాచారం తెలుసుకున్న బుట్టాయగూడెం పోలీసులు ఆసుపత్రికి చేరుకుని, మృతదేహాన్ని సందర్శించి, దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

**ఐసిడిఎస్ సూపర్వైజర్ బివీఎల్ మంగాదేవి**

ప్రజా భూమి, కామవరపుకోట



విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది ఐసిడిఎస్ సూపర్వైజర్ బివిఎల్ మంగాదేవి అన్నారు. కామవరపుకోట మండలం తడికలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ నందు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పౌష్టిక ఆహారం అలవాట్లు నెలసరి కాలక్రమైనా వచ్చే రుతుక్రమేనా మెచ్యూర్ అయిన విద్యార్థులకు వచ్చే నెలసరి పీరియడ్స్ పై అవగాహన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారికి వచ్చే నెలసరి ప్రోగ్రామ్స్ వల్ల ఎలాంటి చెడు ప్రభావాలు కలగకుండా వారు ఆ మూడు రోజులు మెచ్యూర్ అయిన విద్యార్థినిలు పడే పిరియడ్స్ ప్రాబ్లమ్స్ వల్ల వాళ్లకి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జంగారెడ్డిగూడెం పి బ్యుల మేడమ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని కూడా ప్రతి కాకరమైన రుతు సమస్యలు పీరియడ్స్ వంటి ప్రాబ్లమ్స్ బారిన పడుతూ ఉంటారు. ప్రతిరోజు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలి అప్పుడే మహిళల్లో వచ్చే రుతు సమస్యలు రక్తస్రావం ప్రతి నెల కాలక్రమమైన వస్తుంది ఎప్పుడైతే మన ఆరోగ్యానికి పౌష్టిక ఆహారం అందదు . మనలో రక్తం తక్కువయ్యి కాలక్రమమైన పీరియడ్స్ సమస్యలు రావు పౌష్టికాహారం తీసుకోపోవడం వలన నరాల బలహీనత ఏర్పడుతుంది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పి బ్యులా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జంగారెడ్డిగూడెం సూపర్ వేస్ బి వి ఎల్ మంగాదేవి, ఎన్ వీర కుమారి, డాక్టర్ సుమ, ఎం ఎల్ హెచ్ పి టి అరుణ, మహిళా పోలీస్ ప్రశాంతి, సుస్వేత,ఏఎన్ఎం సుమలత ఆశా వర్కర్లు ధనలక్ష్మి లూర్దు మరియమ్మ అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టీచర్స్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితులపై హత్యా ప్రయత్నం చేసిన ముద్దాయిలను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలి

**- దళిత బహుజన సీనియర్ నాయకులు నేతల రమేష్ బాబు డిమాండ్**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



కైకలూరు లో గణేష్ ఉత్సవ సందర్భంగా దాడిలో తీవ్రంగా గాయపడి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధిత దళితులను పరామర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూఏలూరు జిల్లా కైకలూరు మండలం దాన గూడెం గ్రామానికి చెందిన దళితులపై కైకలూరుకు చెందిన ఆధిపత్య కులాలకు చెందిన తులసి శివ, తులసి పూర్ణ ,కార్తీక్, బాబు ,మెకానిక్ శివ, బాలు, పిచ్చుకల రాజేష్ పై హత్యా ప్రయత్నం నమోదు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన సీనియర్ నాయకులు నేతల. రమేష్ బాబు జైభీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు గొల్ల నరేష్ బేతపూడి నవీన్ లు డిమాండ్ చేశారు.కైకలూరు లో జరిగిన దాడిని హత్య ప్రయత్నాన్ని పోలీసు వారు ఇరువర్గాల ఘర్షణగా చిత్రీకరించటాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని పథకం ప్రకారం దళితులైన పైయెద్దు అజయ్,గొంతుపులి దినేష్ లపై హత్యా ప్రయత్నం చేస్తుండగా దీనిని అడ్డుకొనటానికి ప్రయత్నించిన ఇంటి రేఖ పైయెద్దు విజయాలపై తీవ్రంగా దాడి చేసి గాయపరిచిన ముద్దాయిలను కఠినంగా శిక్షించాలని లేని యెడల రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీ ఎస్టీ ల పై దాడులు హత్యాకాండలు తీవ్రమయ్యాయని పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని విమర్శిస్తూ రాష్ట్రంలో దళితులపై దాడులను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు పోలీసులు విఫ లమయ్యారని దుయ్య బట్టారు

## తనది ఉన్నది ఉన్నట్టు ముఖం మీద మాట్లాడే తత్వం

**ఎమ్మెల్యే బడేటి చంటి**


ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



పడగొట్టడం తప్ప నిర్మించే సత్తాలేని గత వైసిపి ప్రభుత్వ నేతలందరివీ విధ్వంసకర నిర్ణయాలేనంటూ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ధ్వజమెత్తారు. అటువంటి వైసిపి నాయకుల విషవలయానికి తిరిగి ప్రజలెవ్వరూ మళ్ళీ చిక్కకూడదన్నదే తన సంకల్పమంటూ ఆయన తేల్చిచెప్పారు. ఏలూరులోని కొత్తూరు ఇందిరమ్మ కాలనీ ఫేజ్ – 2లో శనివారం పర్యటించిన ఎమ్మెల్యే చంటికి స్థానికులు ఆత్మీయ స్వాగతం పలికారు. తొలుత కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడిన ఆయన,,, స్థానిక సమస్యలు తెలుసుకునీ, వారిలో భరోసానింపారు. తనది ఉన్నది ఉన్నట్లు ముఖంమీదే మాట్లాడే తత్వమనీ పేర్కొన్న ఎమ్మెల్యే చంటి,,, ఏలూరు సమగ్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నానన్నారు.అలాగే ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి మరో రెండు అన్నాక్యాంటిన్లు మంజూరయ్యాయనీ, వాటిలో ఒకటి కొత్తూరు ఇందిరమ్మ కాలనీ ప్రాంతంలో ఏర్పాటుచేయాలనే ఆలోచనలో తాను ఉన్నానంటూ ప్రజల కరతాళధ్వనుల మధ్య ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఎర్రంశెట్టి నాగబాబు, క్లస్టర్ ఇంచార్జ్ పైడి వెంకట్రావు, డివిజన్ ఇంచార్జ్ పైడి పార్వతి, క్లస్టర్ కో ఇన్చార్జ్ మెరుగుమాల శ్రీనివాసరావు, డివిజన్ ప్రెసిడెంట్ పాండ్రంకి భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టకర్ల సాంబశివరావు, రాంబాబు, సతీష్, లక్ష్మణరావు జనసేన నాయకులు వీరంకిపండు, ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి తదితరులు ఉన్నారు...

## ఏలూరు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సెక్రటరీగా దవులూరి రవి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం నియమించబడిన ఏలూరు జిల్లా సోషల్ మీడియా సెక్రటరీగా దవులూరి రవి ని ఏలూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మామిళ్ళపల్లి జయప్రకాష్ని మర్యాదపూర్వకంగా కలిసి తనను నియమించి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో గమని శ్రీనివాసరావు, చుక్క సత్యనారాయణ, స్వామి, రమేష్, స్థానికులు పాల్గొన్నారు.

## పురుగుమందుల షాపుల్లో విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ



ఆచంట,ప్రజాభూమి.

ఆచంటలో దివ్య సాయి ఏజెన్సీస్ మరియు సాయిరాం ఎంటర్ప్రైజెస్ పురుగుమందుల దుకాణాలను అగ్రికల్చర్ మరి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు తనిఖీ చేసిన పురుగు మందుల దుకాణాల్లో ఎలాంటి వ్యత్యాసం లేదని అధికారులు గుర్తించారు ఈ తనిఖీ కార్యక్రమంలో కే కన్యాకుమారి విజిలెన్స్ ఎమ్మార్వో మరియు కే నాగరాజు విజిలెన్స్ ఎస్సై స్థానిక మండల వ్యవసాయ అధికారి బి నాగరాజు పాల్గొన్నారు

## రైతులకు యూరియా అందుబాటులో ఉంది




ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం సొసైటీలో యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నట్లు సొసైటీ ప్రెసిడెంట్ పారేపల్లి మణిబాబు తెలిపారు యూరియా కోసం ఏ రైతు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని రైతులకు కావలసిన యూరియా నిలవ ఉందని శనివారం సొసైటీ గోడౌన్ను సందర్శించిన ఆయన మాట్లాడారు రైతులు ఆందోళన చెందవద్దన్నారు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ యూరియా నిల్వల కోసం తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు

## రహదారి నిర్మించండి: బీజేపీ నాయకురాలు

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం




రెండు నియోజకవర్గాలను కలిపే జంగారెడ్డిగూడెం బుట్టాయగూడెం మండలాల మధ్య రహదారిని వెంటనే నిర్మించాలని బీ జే పీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పీచుపాటి రామలక్ష్మి కోరారు శనివారం జంగారెడ్డిగూడెంలో ఆమె మాట్లాడారు గిరిజన గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు బుట్టాయగూడెం నుంచి జంగారెడ్డిగూడెం రావాలంటే నరకయాతన పడాల్సి వస్తుంది అని ఈ మార్గన తిరిగే ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి ఈ సమస్యకు మార్గం చూపాలని ఏ ప్రమాదం జరగకుండా దీనిపై పాలకులు స్పందించాలని కోరారు

## కోడి వ్యర్థాలు పై దుష్ప్రచారాని మానుకోండి

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

పట్టణంలో చికెన్ దుకాణాల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎర్ర అప్పారావు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ప్రెసిడెంట్ ఎర్ర అప్పారావు మాట్లాడుతూ సంబంధం లేని వ్యక్తులు కోడి వ్యర్థాలు అమ్ముకుంటున్నామని ఫేస్బుక్ వాట్సప్ సోషల్ మీడియా ఆధారంగా దుష్ప్రచారానికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు ప్రజల ఆరోగ్యం ముఖ్యమని చికెను దుకాణాలు కేవలం తాజా చికెన్ మాత్రమే అమ్ముతారని ప్రజల ఆరోగ్యం ముఖ్యమని ఆయన తెలిపారు కోడి వ్యర్థాలపై కొంతమంది వాళ్ల స్వలాభాల కోసం ఒక కమ్యూనిస్టు నాయకుడు పావుగా వాడుకున్నారని మాకు అధికారుల నుండి గాని నాయకుల నుండి కానీ ఎటువంటి ఒత్తిడి లేదని స్వచ్ఛందంగా మా పని మేము చేస్తున్నామని మాలో ఐక్యత పోగొట్టడానికే ఈ విధంగా చేస్తున్నారని ఇంకొకసారి మా వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చికెన్ దుకాణాల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎర్ర అప్పారావు తెలిపారు ఈ



కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ బాలకృష్ణ భాస్కర్ బాబురావు నూకరాజు షేక్ శిలార్ చికెన్ దుకాణాల యజమానులు పాల్గొన్నారు

ప్రజాభూమి
కాకినాడ, కోనసీమ 5
ఆదివారం , 7 సెప్టెంబర్, 2025

## పేకేటి శివ కుమార్తె పరామర్శించిన చిలుకూరి రాంకుమార్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం వెంకట్ నగరం గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్త పేకేటి శివ కుమార్తెకు ఇటీవల కరెంట్ షాక్ కొట్టిందని తెలియడంతో వారిని వారి స్వగృహంలో కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ కలిసి వారి పాప ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుగల కారణం వారి ఇల్లు వర్షములకు కలప అవి పాడైకపోవడంతో ఇల్లు పూర్తిగా ధ్వంసం అయిందని కరెంట్ ఎత్తయిందని పేకేటి శివ చిలుకూరి రామకుమార్ కి తెలియజేయడం జరిగింది. వారి వెంటనే స్పందించి తక్షణ ఆర్థిక సాయం గా 5000 రూపాయలు ఖర్చులకి ఉంచమని చెప్పి ఇచ్చినారు. వారికి గవర్నమెంట్ ద్వారా ఏవైనా స్కీమ్స్ అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతిపాడు మండల అధ్యక్షులు ఊట వీరబాబు గోపు అబ్బు బాలేపల్లి చక్రి మండల ఉపాధ్యక్షుడు మేడసాని వీర వెంకట సత్యనారాయణ గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముదునూరి కృష్ణంరాజుకి సంఘీభావం తెలిపినకొత్తూరు వైసీపీ పెద్దలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామానికి చెందిన ముదునూరి మురళీ కృష్ణం రాజు తండ్రి 86 ఏళ్ల వయసున్న ముదునూరి రామరాజు పై రాజకీయ కుట్రల నేపథ్యంలో అన్యాయంగా అక్రమ కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ పరిణామంపై వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా శంఖవరం మండలం, కొంతంగి కొత్తూరు గ్రామానికి చెందిన ప్రత్తిపాడు నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు పలివెల నాగేంద్ర రాజు కొత్తూరు గ్రామ వైస్ ప్రెసిడెంట్ మరపురెడ్డి మంగరావు వైస్సార్సీపీ నాయకులు రాయపాటి చంటి మరపురెడ్డి శ్రీను అకేటి శ్రీను పాపారావు చంద్రరావు కోటరీ శివ తదితరులు కలిసి ప్రత్తిపాడు నియోజకవర్గ వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజు నివాసానికి వెళ్లి సంఘటన వివరాలు తెలుసుకున్నారు.కష్ట కాలంలో తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికి మురళీ రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### వైసిపి జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా

ప్రజా భూమి ప్రతినిధి పెద్దాపురం



ఈనెల తొమ్మిదో తేదీన పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం దగ్గర జరగబోవు ఎరువులు బ్లాక్ మార్కెట్ అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాకినాడలో వైసీపీ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా, మాజీ మంత్రివర్యులు తోట నరసింహం, మాజీ ఎంపీ వంగా గీతా, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, పెద్దాపురం వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు, వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైసీపీ జగన్మోహన్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారు

### మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో రాజుగారి కోటలో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పత్రిక ముఖంగా మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి రైతులను ఎంత రెచ్చగొట్టాలని ప్రయత్నం చేస్తున్న ఏ రైతు ఆందోళనలకు ముందుకు రాకపోవడంతో వైసిపి రాక్షస రాజకీయాలు చేయడమే పనిగా పెట్టుకుందిరాష్ట్రంలో ఏ రైతుకు యూరియా ఇబ్బందులు లేకుం డా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటిక ప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఇటీవల కాకినాడ పోర్టు ద్వారా 40 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు చేరుకున్నాయి,అలాగే ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు బస్తాలు చొప్పున ఎరువుల సరఫరా చేస్తుందిప్రైవేట్ దుకాణాల్లోనూ ఎరువుల ఉండేలా చేస్తుంది.ఈరోజు జిల్లాలో 600 మెట్రిక్ టన్నులు యురియా జిల్లాకు సరఫరా చేస్తున్నారు అయినా వైసీపీ క్షుద్ర రాజకీయాల పాల్పడుతూ లేని సమస్యలు ఉన్నట్టు చిత్రీకరించడమే పనిగా పెట్టుకుంది
వైసీపీ మాట్లాడితే సీజనల్ రాజకీయం చేయడమే పనిగా పెట్టుకుంది మొన్నటి వరకు వర్షాలకు అమరావతి మునిగిపోయింది అన్నారు. అది అబద్ధం తేలిపోవడంతో మళ్లీ ఇప్పుడు యూరియా కథలు చెబుతున్నారుమళ్లీ రేపు ఇంకొక అబద్ధంతో ముందుకు వస్తారు ప్రతిరోజు అబద్ధాలతో రాజకీయం చేయడమే పనిగా వైసిపి పెట్టుకుంది .ఇప్పటికే ప్రజలు వైసీపీని చీకొట్టారు రైతులయితే లాగి తన్నారు.అయినప్పటికీ సిగ్గు లేకుండా వైసిపి రాజకీయం చేయడం దారుణంవైసిపి గత ఐదేళ్లలో రైతులు దాన్యం బకాయిల కోసం.. యూరియా దొరకపోవడం కోసం ఎన్నిసార్లు రోడ్డు ఎక్కినా ఏ రోజు పట్టించుకోలేదు.వర్షాలకు పంటలు మునిగి రైతులు రోడ్డున పడితే ఏ ఒక్క ఎమ్మెల్యే మంత్రి సీఎం రైతుల పరామర్శించిన దాఖలాలు లేవు కానీ చంద్రబాబు మాత్రం రైతులకు ధాన్యం బకాయిల సకాలంలో జమ చేస్తున్నారు.ఎరువులు కొరత లేకుండా చూస్తున్నారు అన్నదాత సుఖీభవ ద్వారా డబ్బులు వేశారు పెట్టుబడి సాయం అందించారు అసలు రైతులు గురించి మాట్లాడే హక్కు వైసిపికి లేనేలేదు వైసిపి ఐదేళ్లలో రాక్షసుల్లాగా వైసిపి నేతలు రైతులను పీక్కు తిన్నారు



## ఎర్రవరంలో గణేష్ నిమజ్జనాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఎర్రవరం గ్రామంలో బెల్లం మార్కెట్ విఘ్నేశ్వర ఆలయం వద్ద గణేష్ విగ్రహా నిమజ్జన కార్యక్రమము ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శనివారం చేపట్టారు.గ్రామములో గణేష్ విగ్రహా నిమర్జనము ఊరేగింపుతో గ్రామమంతా సందడి వాతావరణం నెలకొంది.బెల్లం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవకమిటీ సభ్యులు యువకులు ప్రత్యేక వస్త్ర ధారణతో గ్రామములో నృత్యాలుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ నృత్యాలు చేశారు.గణేష్ గణేష్ నిమర్జనాల కోలాహలంతో గ్రామం అంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అలాగే మండల కేంద్రమైన ఏలేశ్వరంలో కూడా వివిధ గ్రామాల నుండి ఏలేరు రిజర్వాయర్లో విఘ్నేశ్వర విగ్రహాలను తరలించి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు అంతేకాక ఏలేశ్వరం పట్టణంలో ఉన్న చిన్న కారు స్టాండ్ వద్ద నెలకొల్పిన విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని శనివారం భారీ ఊరేగింపుతో బాణాసంచా పేల్చడం డప్పులు డాన్సులతో పురవీధుల్లో ఊరేగింపులు నిర్వహించి నిమజ్జనం చేశారు.

## వూటుకూరి సుబ్రహ్మణ్య స్వామి ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట 50'116 రూపాయలు పలికిన లడ్డు

ప్రజా భూమి అమలాపురం జిల్లా బ్యూరో



అమలాపురం రూరల్ బండారులంక గ్రామం ఊటుకూరి వారి వీధిలో శ్రీ బాలగణపతి యువజన సంఘం 75వ వార్షికోత్సవం సందర్భంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శనివారం స్వామి లడ్డూ ప్రసాదం వేలం కార్యక్రమం రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సమక్షంలో, కమిటీ సభ్యుల పర్యవేక్షణ లో జరిగింది. లడ్డూ ను వేలం పాటలో రూ.50,116 లు పాడిన బండారులంక కు చెందిన మట్టపర్తి హిమ వెంకట్ శ్రీ సాయి దంపతులు ను సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తదితరులు అభినందించారు.ఈ కార్యక్రమంలో బళ్ల వెంకటేశ్వర రావు, పిచ్చిక నాగరాజు, లక్కింశెట్టి సుబ్రహ్మణ్యం, బాసిన మోహనరావు,కొండా శ్రీను, వాసా దొరబాబు, కొండా బ్రహ్మనందం, గుంటు సోమశేఖర్, బళ్ల శ్రీనివాస చక్రవర్తి తదితర కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## ఉత్తమ వీఆర్వోగా ఐదుసార్లు అవార్డు అందుకున్న కిషోర్ దంపతులకు పేరవరంలో ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం పేరవరం గ్రామానికి చెందిన అవసరాల కిషోర్ ఉత్తమ వి ఆర్ ఓ అవార్డు పొందిన సందర్భంగా కిషోర్ దంపతులకు గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు సన్మాన మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏలేశ్వరం మండల టిడిపి అధ్యక్షుడు మాజీ జడ్పిటిసి జ్యోతుల పెదబాబు పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బేరి వరలక్ష్మి అరవిందు కుమార్ మాట్లాడుతూ పేరవరం గ్రామం ముద్దుబిడ్డ ఉద్యోగ బాధ్యతల్లో ఐదుసార్లు జిల్లా ఉత్తమ అవార్డు పొందిన సందర్భంగా పేరవరం గ్రామానికి వన్నె తెచ్చినందుకు గర్వంగా ఉందని తెలుపుతూ తన యొక్క ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి పేరవరం గ్రామ ప్రజలు మండల రెవెన్యూ అధికారులు న్యాయవాదులు నాయకులు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ గవర్నమెంట్ హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

### విజ్ఞానం వైపు నడిపే గెలుపు గురువు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్ఆర్బి హెచ్ఆర్ గవర్నమెంట్ హైస్కూల్లో ఉపాధ్యాయుల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు. వి ఏ వి రామకృష్ణ మాట్లాడుతూ విజ్ఞానం వైపు నడిపే గెలుపు గురువు.తిరుమూర్తుల కన్నా సృష్టికర్త బ్రహ్మ కన్నా గురువే గొప్పవాడు అన్నారు. ఎందుకంటే ఒక విద్యార్థిని అజ్ఞానం నుంచి విజ్ఞానవైపు నడిపే మార్గదర్శి ఆ గురువే కాబట్టి బుద్ధులు నేర్పుతాడు. కొండేపూడి శంకర్రావు మాట్లాడుతూవిద్యార్థి విజయాల నే తన గురు దక్షిణ గా భావిస్తాడు .అలాంటి గురువు అలాంటి గురువులను మన జీవితంలో కలిగి ఉండడం



అదృష్టంగా భావించాలి ఏమిచ్చినా ఎన్ని సేవలు చేసిన వారి రుణం తీర్చుకోలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులచేత ఘనంగా నిర్వహింపజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శ్రీమతి సూర్యభవాని, వైస్ ఛైర్మన్ శ్రీమతి వీరకుమారి, వార్డ్ కౌన్సిలర్ శ్రీ రాయుడు శ్రీ బాబు, పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ కొండేపూడి శంకర రావు , సభ్యులు ధనలక్ష్మి, కనకారావు తదితరులు హాజరైనారు. కమిటీ సభ్యులు పాఠశాల సిబ్బంది ని సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు వి ఎ వి రామకృష్ణ, ఉపాధ్యాయులు యాహాన్ రామకృష్ణ, క్రిస్టోఫర్, . శ్రీనివాసరావు, నాళం స్వామి ప్రకాష్ కుమార్, చంద్ర బాబు, బాలకృష్ణ మూర్తి, సత్యనారాయణ మూర్తి, రామస్వామీజీ, శ్రీ రాజారావు, అప్పారావు, గిరి, బాలబ్రహ్మణాథ్, శ్రీనివాస్, శ్రీమతి జ్యోతి, శ్రీమతి సుజాత, శ్రీమతి ఉమామహేశ్వరి, శంకర స్వామి, వీరభద్రాచారి, శ్రీమతి శ్రీలక్ష్మి, నాగేశ్వరరావు,. శ్రీమతి రామలక్ష్మి లు సన్మానించబడినవారిలో కలరు. ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యత ను సభ్యులు వివరించారు. సన్మానితులైన ఉపాధ్యాయులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి

ప్రజా భూమి అమలాపురం జిల్లా బ్యూరో

అమలాపురం కు చెందిన శారీరక వైకల్యం గల నాగేశ్వరరావు అనే వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని మోసపూరితంగా నమ్మించిన శంకర్రావు అనే వ్యక్తి చేతిలో బలయ్యాడు. ఉద్యోగం అవకాశమంటూ చెన్నైకు తీసుకెళ్లిన అతను, నాగేశ్వరరావు దగ్గర ఉన్న డబ్బులను తీసుకొని చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో అతని భార్య, చిన్న పిల్లలతో వదిలేసి పరారయ్యాడు.ఈ మోసానికి గురైన నాగేశ్వరరావు, తన పరిస్థితిని జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి టి, ఐఏఎస్ కి ఫోన్ ద్వారా వివరించాడు. భార్య, పిల్లలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపాడు.ఈ విషయం తెలుసుకున్న జాయింట్ కలెక్టర్ మానవతా దృష్టితో స్పందించి, తక్షణమే చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్ ఆర్‌పీఎఫ్ సిబ్బందితో సమన్వయం చేసి నాగేశ్వరరావు కుటుంబానికి రైలు టిక్కెట్లు, ప్రయాణ సౌకర్యాలను ఏర్పాటు చేయించారు. అంతేగాక, అవసరమైన ఖర్చుల కోసం తన సొంత డబ్బును పంపించి ఆ కుటుంబానికి మానవతా హస్తం అందించారు.

## అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరించిన దేవినేని అవినాష్



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్రంలో యూరియా కొరతపై, ఎరువుల బ్లాక్ మార్కెట్ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అన్నదాత పోరు కార్యక్రమం సెప్టెంబర్ 9వ తేదీన నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి అన్నదాత పోరు కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించిన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జిన్నూరి బాబి, అంబేద్కర్ కోనసీమ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు జిన్నూరి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు ఏలూరి శివాజీ, కొత్తపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓంకార్ చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గిరిజన గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాలు.



ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండలంలోని చొక్కన పల్లి (కొత్తూరు), కల్తూనూరు గిరిజన గ్రామాల్లోని ప్రజలకు శ్రీ రామ బోట్ ద్వారా గోదావరి మీదుగా వెళ్లి ఓంకార్ చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించారు. నిర్వహించిన ఈ వైద్యశిబిరాలలో సుమారుగా 158 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు, సిరప్స్, పాలు, బ్రెడ్ అందించారు. ఈ కార్యక్రమంలో జీడిపప్పు పీ.హెచ్.సి డాక్టర్స్ నిరంజన్ కుమార్, హేమంత్ వైద్య సిబ్బంది పి.పున్నమ్మ, పి పట్టాభి రామారావు, ఆర్ బూబామ్మ, ఎస్ వెంకటలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి, ఓంకార్ చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎన్ బి భాలస్వామి, సి హెచ్ రాజేష్, సొసైయటీ ప్రసిడెంట్ గొంది చంద్రయ్య, ముత్యాల శ్రీను, ఎస్ వెంకటేశ్వర్లు, వై ఆనంద్, వై శ్రీలత, శివ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల్ యూత్ ఆధ్వర్యంలో కొత్తపేట గణేష్ నిమజ్జనం

ప్రజాభూమి కిర్లంపూడి

కిర్లంపూడి మండలం కొత్తపేట గణేష్ గద్వాల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని దర్శించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.. ముందుగా ఆలయ కమిటీ వారు రమేష్ గారికి సాధార స్వాగతం పలికారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం వినాయక నిమజ్జన కార్యక్రమంలో రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో యల్లపు దొరబాబు, గంధం ప్రభాకర్, చిక్కాల భగవాన్, జోనకూటి లోవకుమార్, వడ్డాది వీరబాబు, వడ్డాది ఆనంద్, జక్కాలికి దుర్గ, రమేష్,అండ్ గాధవాల్ యూత్ సభ్యులు,మాదారపు వీరబాబు, కాయల మణికంఠ,గోకేడ రమణ తదితరులు పాల్గొన్నరు.



## డోనాల్డ్ ట్రంప్ భారతదేశంపై విధిస్తున్న అధిక పన్నులకు, షరతులకు వ్యతిరేకంగా పోరాడండి

### ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు

ప్రజాభూమి జగ్గంపేట

ఆక్వా,తదితర రంగాలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంపు విధించిన 50 శాతం సుంకాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ రంగవల్లి నగర్లో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ భారతదేశ వాణిజ్య ఎగుమతి, దిగుమతులపై ట్రంప్ విధించిన సుంకాల టారిప్ లను తక్షణమే రద్దు చేయాలని, అమెరికా ఆంక్షల పట్ల మోడీ ఉదాసీన వైఖరి విడనాడాలని ఆయన తెలిపారు. అమెరికా ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను ప్రోత్సహించి ఆయుధ వ్యాపారం చేస్తుందని, రష్యా ,చైనా దేశాలతో వాణిజ్య ఒప్పందాలను పెంపొందించుకోవాలని అన్నారు. తక్షణమే నరేంద్ర మోడీ స్పందించి సుంకాలను తగ్గించే




విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు(విజృంభన) రాష్ట్ర కార్యదర్శి కే. సతీష్, రైతు కూలి సంఘం నాయకులు రామలింగేశ్వర రావు,రంగవల్లి నగర్ నాయకులు సోమరాజు, దేవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
ఆదివారం , 7 సెప్టెంబర్, 2025

## నేడు ధర్మవరంలో ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

ప్రజాభూమి,గుంతకల్లు ప్రతినిధి :

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఆత్మీయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ ఆదివారం ధర్మవరంలో పురస్కారాలను అందజేస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎం.రాఘవేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణ, బోధనలో విశేషమైన సేవలందిస్తూ విద్యార్థుల భవితకు బాటలు వేసిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 67 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఉత్తమ పురస్కారాలకు ఎంపిక చేశామన్నారు. ఇందులో గుంతకల్లు మండలానికి చెందిన ఉపాధ్యాయులు లక్ష్మీరంగమ్మ, శంకర్ నాయక్ అవార్డులకు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. ఆత్మీయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మవరం యుటిఎఫ్ జోన్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నటుడు వెల్లంకి నాగినీడు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రారెడ్డి హాజరవుతున్నారన్నారు.

## సమన్వయంతో సూపర్ సిక్స్ సూపర్ హిట్ ను జయప్రదం చేద్దాం: ఎమ్మెల్సీ బిటి నాయుడు




ప్రజాభూమి, హిందూపురం టౌన్


కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై ఈ నెల 10వ తేదీన అనంతపురంలో జరిగే బహిరంగ సభను సమన్వయంతో విజయవంతం చేద్దామని శాసనమండలి సభ్యులు బిటి నాయుడు పిలుపునిచ్చారు. శనివారంహిందూపురం పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంపై శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు వడ్డే అంజనప్ప, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీటీ నాయుడు మాట్లాడుతూ, అనంతపురం పట్టణంలో ఈ నెల 10వ తేదీన సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు కూటమినేతలు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. హిందూపురం నియోజకవర్గం పరిధిలోని హిందూపురం పట్టణం, లేపాక్షి, చిలమత్తూరు, హిందూపురం రూరల్ మండలాల నుండి పదివేల మందికి పైగా టిడిపి శ్రేణులు తరలిరావాలని కోరారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అశ్వర్థరెడ్డి, కౌన్సిలర్లు, టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు వాలంటీర్ల విధులు కేటాయించడం తగదు

### గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్

గ్రామ, వార్డుల్లో వాలంటీర్లు నిర్వహించాల్సిన విధులను కార్యదర్శులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయడం తగదని గ్రామ, వార్డు సచివాలయాల ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. వాలంటీర్ల విధులను చేయాలని ఆదేశించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర జేఏసి కమిటీ పిలుపు మేరకు శనివారం విధులు బహిష్కరించి మున్సిపల్ కమిషనర్ చాంబర్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, తాము ఏ ప్రభుత్వానికీ వ్యతిరేకం కాదని, ఇంటింటికి సర్వేలను బహిష్కరిస్తూ అలాగే వాలంటీర్లు చేయాల్సిన పనులు పనులు తాము బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యదర్శులందరికీ నోషనల్ ఇంక్రిమెంట్ల విషయమై, నిర్దిష్టమైనటువంటి జాబ్ చార్ట్ , మాతృ శాఖలో విలీనం చేసి శాఖ అధికారులు మాత్రమే పర్యవేక్షణ చేసే విధంగా చూడాలని కోరారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం కేటాయిస్తున్న వాలంటీర్ల విధులను క్లస్టర్ మ్యాపింగ్ విధానాన్ని, అదే విధంగా పని ఒత్తిడిని పెంచుతూ రోజుకు రోజుకు పెంచే సర్వేలను ఉద్యోగులకు అప్పచెప్పుతూ ఒత్తిడికి గురిచేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని ఖండిస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇలాంటి విధులను గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు కేటాయించడం అన్యాయమని, 50 గృహాలకు ఒక వాలంటీర్ గత ప్రభుత్వం కేటాయించిందని, ఈ ప్రభుత్వం గడిచిన ఒకటిన్నర సంవత్సరం నుండి వాలంటర్ల విధులను సచివాలయ ఉద్యోగులకు కేటాయించి అధిక పని ఒత్తిడిని పెంచుతూ ఇబ్బందులకు గురి చేయడంతో పాటు సమయపాలన లేకుండా సర్వేలతో సతమతమయ్యే విధంగా వేధింపులకు గురిచేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగులకు స్పష్టమైన జాబ్ చార్ట్, పదోన్నతులు, పే స్కేల్ వర్తింప జేసి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులలో మహిళా ఉద్యోగులు దివ్యాంగ ఉద్యోగులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురి అవుతూ మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని వాపోయారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ,వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఉప కార్యదర్శి అశ్వర్థ, గ్రామ వార్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శివరాజ్, ఉద్యోగుల సంఘం నాయకులు చరణ్, హరినాథ్, జీవన్, శంకర్, అనిల్ ప్రవీణ్, నరసింహులు, తేజస్విని, శ్వేత,సుభాషిని సౌజన్య ,భాస్కర్, వరలక్ష్మి, బూతే గౌడ్, తదితర ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# 9న అనంతలో 'అన్నదాత పోరు'

## పోస్టర్లు ఆవిష్కరించిన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



రైతన్నలకు తోడుగా ఈ నెల 9వ తేదీన 'అన్నదాత పోరు' కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి పోస్టర్లను శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కష్టాలు వర్ణణాతీతమన్నారు. అనంతపురం జిల్లాలో 8.50 లక్షల ఎకరాలు సాగుభూమి ఉంటే సాగైంది 4.30 లక్షల ఎకరాలు మాత్రమే. గత ఏడాది కంటే ఎక్కువ యూరియా పంపించామని చెబుతున్నా.. ఇంకా యూరియా కొరత వేధిస్తోంది. యూరియా కోసం ఎక్కడ చూసినా రైతులు బారులు తీరుతున్నారు. డిస్ట్రిబ్యూటర్లే యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించినా వారిపై చర్యలు శూన్యం.ఈ పరిస్థితుల్లో రైతాంగ సమస్యలపై రైతులకు అండగా వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఈ నెల 9న తేదీన అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో ర్యాలీలు చేసి ఆర్డీఓలకు వినతిపత్రాలు అందజేస్తాం" అని పేర్కొన్నారు. అనంతపురం రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి నగరంలోని జెడ్పీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ మీదుగా ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందిస్తామని అనంత వెంకట్రామిరెడ్డి తెలిపారు. అలాగే, గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గాలకు సంబంధించి గుంతకల్లులో ర్యాలీ చేసి గుంతకల్లు ఆర్డీఓకు, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు సంబంధించి కళ్యాణదుర్గంలో ర్యాలీ చేసి అక్కడ ఆర్డీఓకు వినతిపత్రాలు అందజేస్తామన్నారు. రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో జరిగే నిరసన ర్యాలీల్లో పెద్ద ఎత్తున రైతులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట వార్డు సచివాలయాల ఉద్యోగుల నిరసన

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి :



క్లస్టర్లకు మ్యాపింగ్ విధానాన్ని రద్దు చేసి తమకు అదనపు పని భారాన్ని తగ్గించాలని కోరుతూ శనివారం గుంతకల్లు పట్టణంలోని వార్డు సచివాలయాల ఉద్యోగులు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపు మేరకు వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ప్రాణవాయువు లాంటి సచివాలయ ఉద్యోగుల శక్తిని నిర్వీర్యం చేసేలా అధికారుల తీరు ఉందని వారు నిరసన వ్యక్తం చేశారు. గతంలో వాలంటీర్లు ఒక క్లస్టరుకు పరిమితమై నిర్వహించిన విధులను ప్రస్తుతం సచివాలయ ఉద్యోగులకు ఒకటికంటే ఎక్కువ క్లస్టర్లకు మ్యాప్ చేసి బలవంతంగా ఇంటింటికీ తిరిగే విధులు అప్పగిస్తున్న తీరును వ్యతిరేకిస్తున్నామన్నారు. వాట్సాప్ సర్వీసు కు సంబంధించి అవగాహన ప్రతి ఇంటికీ బలవంతంగా సర్వీస్ నమోదు చేయాలని అధికారులు ఇచ్చిన సాధ్యం కానీ ఆదేశాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ విధులను బహిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఆత్మగౌరవ సమస్యతో కొట్టుమిట్టాడుతూ గత్యంతరం లేని పరిస్థితుల్లో రాష్ట్ర వ్యాప్తంగా లక్ష 25 వేల మంది గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల మనోవేదన, సర్వే కోసం ఇంటింటికీ వెళ్తున్న సచివాలయ ఉద్యోగులను ప్రజలు ఈసడించుకుంటున్నారని.. దీంతో తాము మానసికంగా కృంగిపోతున్నామని వారు విచారం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. నిరసన కార్యక్రమం అనంతరం వారు నల్ల బ్యాడ్జీలు ధరించి సచివాలయాల్లో విధులకు హాజరయ్యారు. అలాగే వాట్సాప్ సర్వీస్ రిజిస్ట్రేషన్ విధులను మూకుమ్మడిగా బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయాల ఉద్యోగులు రమేష్ రావు, సుదర్శన్, మంజునాథ్, అనిల్ కుమార్, యోగానంద్, ఉస్మాన్, పుష్యమి విజయభారతి, మంజుల, త్రివేణి, తస్నీమ్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలి

### -ఎల్.ఆర్.జి. పబ్లిక్ స్కూల్ నూతన భవనం ప్రారంభం


ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆధునిక సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని వక్తలు సూచించారు. శనివారం కిరికెర వద్ద నూతనంగా నిర్మించిన ఎల్.ఆర్.జి. పబ్లిక్ స్కూల్ భవనాన్ని పాఠశాల యాజమాన్యంతో కలిసి రూరల్ సీఐ ఆంజనేయులు, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, వైకాపా మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాలరెడ్డి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యాసంస్థలు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్యను అందించడం అభినందనీయమన్నారు. విద్య వ్యాపారంగా మారిన తరుణంలో అతి తక్కువ ఫీజులు తీసుకుంటూ ఎల్.ఆర్.జి.పబ్లిక్ స్కూల్ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న పట్ల అభినందించారు. విద్యార్థులు ఎల్.ఆర్.జి. యాజమాన్యం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు వెళ్లాలన్నారు. తల్లిదండ్రుల పట్ల భక్తి భావాలు, గురువుల పట్ల గౌరవంగా మెలుగుతూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థులకు అత్యాధునిక విద్య అందించడంలో భాగంగా సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ లను ఏర్పాటు చేయడం విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం కొండూరు వేణుగోపాల్ రెడ్డి, సీఐ, ఎంఈఓ, ప్రభుత్వాసుపత్రి వైద్యులు కేసీకే నాయక్ తదితరులను విద్యా సంస్థల చైర్మన్ సుమంత్ రామ్మూర్తి, పాఠశాల డైరెక్టర్ నిఖిల్ గోవింద్ రామ్మూర్తి, కార్యదర్శి బాల సుందరం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తలను పరామర్శించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి. ఎంపీపీ భూమి రెడ్డి రాఘవరెడ్డి

ప్రజాభూమి, పుట్లూరు.




వైఎస్సార్సీపీ కార్యకర్తలు మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ పుట్లూరు మండలంలో పలు గ్రామాల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, ఎంపీపీ రాఘవరెడ్డి పర్యటించారు. అరకటవేముల గ్రామంలో వైసీపీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి భార్య అమరావతి అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటుండగా ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. సూరేపల్లి గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ కార్యకర్త నాగశేఖర్‌ను కలుసుకుని ధైర్యం చెప్పారు. ఓబులాపురం గ్రామానికి వెళ్లి జిల్లా కార్యదర్శి రమణా యాదవ్ తండ్రి కిష్టయ్యను పరామర్శించి ఆరోగ్య స్థితి గురించి తెలుసుకున్నారు. కుమ్మనమలలో వినాయక చవితి నిమజ్జన సందర్భంగా గాయపడిన కార్యకర్తలు శ్రీనివాసులు, నాగార్జునలను కలిసి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వెంగన్నపల్లి గ్రామంలో బైక్ ప్రమాదంలో మరణించిన కార్యకర్త సుధాకర్ రెడ్డి కుటుంబాన్ని ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి భరోసా కల్పిస్తూ ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మూలి వెంకట్రామిరెడ్డి, వై వీరశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గూడూరు వెంకటేశ్వర రెడ్డి, ఓబులాపురం రమణ, సూర్య పల్లి భూషణం, కడవకల్లు నాగ ముని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పులమతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు.

ప్రజాభూమి, లేపాక్షి:

మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పీహెచ్సీ ఆప్తాలమిక్ అధికారి సుబ్బారావు ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 17 మందికి స్వల్పంగా దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించామని సుబ్బారావు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన కంటి అద్దాలను మంజూరు చేస్తుందన్నారు. ఆ కంటి అద్దాలను విద్యార్థులకు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ, విద్యార్థులు



కంటి చూపులో తేడాలు వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటిని మాత్రం అశ్రద్ధ చేయవద్దని సూచించారు. చూపు లేకపోతే జీవితం అంధకారం అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు పఠాన్ బాబద్దీన్ ఖాన్, కమ్యూనిటీ హెల్త్ అధికారి శ్యామల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేపాక్షిలో రోగ బాధితుడికి ఆర్థిక సహకారం

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలోని ఎస్సీ కాలనీలో నివసిస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త నరసింహ మూర్తి ఇటీవల తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పలు ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకున్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. పైగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. ఈ విషయాన్ని మండల టిడిపి కోఆర్డినేటర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శనివారం రోగ బాధితుడు ఇంటికి వెళ్లి వారు 60 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా తాము ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికే పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఆర్థిక సహకారం అందించామన్నారు. ఎమ్మెల్యే బాలయ్య ప్రోత్సాహంతో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు తాము కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అంగడి అంజి, రమేష్, బూత్ కన్వీనర్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు లేపాక్షి వీరభద్రాలయం మూసివేత

ప్రజాభూమి, లేపాక్షి



ప్రపంచ పర్యాటక క్షేత్రాల్లో ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయాన్ని ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మూసివేస్తున్నట్లు ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమానందన్, ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి తెలిపారు. ఆదివారం రాత్రి చంద్రగ్రహణం కారణంగా ఆలయాన్ని మూసివేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఏడు గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆలయ శుద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్వామివార్లకు అభిషేకం చేసిన తర్వాత సోమవారం ఉదయం ఎనిమిది గంటల నుండి భక్తులకు సామూహిక దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని వారు కోరారు.

## గుంతకల్లు రెవెన్యూ డివిజన్ కు 1,74,982 స్మార్ట్ రేషన్ కార్డులు

ప్రజాభూమి,గుంతకల్లు ప్రతినిధి:



గుంతకల్లు రెవెన్యూ డివిజన్ కు 1,74,982 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరయ్యాయని గుంతకల్లు రెవెన్యూ డివిజన్ ఇంచార్జి పౌరసరఫరాల సహాయ అధికారి (ఏఎస్ఓ) ఎస్. సుబ్బలక్ష్మమ్మ తెలిపారు. కూటమి ప్రభుత్వం ముద్రించిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు గుంతకల్లు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా మండలాలకు చేరాయన్నారు. పాత కార్డుల స్థానంలో కొత్త కార్డులతో పాటు కొత్తగా చేర్పులు, మార్పుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి కొత్త కార్డులు మంజూరయ్యాయన్నారు. కార్డులన్నీ గుంతకల్లు రెవిన్యూ డివిజన్ పరిధిలోని గుంతకల్లు, గుత్తి, పామిడి, పెద్దవడుగూరు, యాడికి, ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండల తహ శీల్దారు కార్యాలయాలకు చేరాయన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అన్నారు. భవిష్యత్తులో కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకుంటే అర్హులకు కొత్తగా ముద్రించి నేరుగా ఇంటికే కార్డు పంపుతా మని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు ఇంచార్జి ఏఎస్ఓ తెలిపారు.

## నేడు 'అన్నదాత పోరు'కార్యక్రమ పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాభూమి,గుంతకల్లు ప్రతినిధి :

రైతులకు తోడుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన నిర్వహించ తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి సంబంధించి గుంతకల్లులో మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ఈనెల 7వ తేదీ ఆదివారం వైవిఆర్ క్యాంపు కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించనున్నట్లు గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి, ఆ పార్టీ గుంతకల్లు పట్టణ, మండల అధ్యక్షులు ఎం.డి.ఆర్. ఖలీల్, పి.రాము శనివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు తోడుగా నిలవాలని తలంచి వైఎస్ఆర్సిపి అధిష్టానం ఈనెల 9వ తేదీన అన్నదాత పోరు కార్యక్రమానికి పిలుపునిచ్చిందన్నారు. ఇందులో భాగంగా గుంతకల్లులో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 7వ తేది ఆదివారం ఉదయం 9.30 గంటలకు మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి క్యాంపు కార్యాలయంలో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి పట్టణ, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, వార్డు ఇంచార్జులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని వారు కోరారు.

## అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల నిరసన

ప్రజా భూమి, గుంతకల్లు ప్రతినిధి:




అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా గుంతకల్లులో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్ లో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సిపిఎం నాయకులు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోవిందు , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కార్యదర్శి బి సురేష్ , సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు భజంత్రీ శ్రీనివాసులు , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండీ గౌస్ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పట్టణ నాయకులు రామాంజనేయులు , సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతీ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అమెరికా దేశానికి భారతదేశము నుండి చేస్తున్న ఎగుమతులపైన 50 శాతం సుంకం వసూలు చేయడాన్ని రద్దు చేయాలని , భారతదేశంలో తయారయ్యే టెక్స్టైల్స్, గార్మెంట్ , ఆక్వా , జ్యువలరీ , లెదర్ ఎగుమతులపై 50 శాతం సుంకం భారతదేశము నుండి వసూళ్లుచేయడానికి అమెరికా ప్రభుత్వం పూనుకుంది. భారతదేశ ఎగుమతుల మీద అమెరికా దేశం పెంచిన 50 శాతం సుంకాలను రద్దు చెయ్యాలి, అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు భారతదేశ మీద విధించిన ఆంక్షలు వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. లేనిపక్షంలో భారత దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాము, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ నాయకులు వెంకట నాయక్, దాసరి శీను, రోహిత్, కత్తి శీను, కొట్టా సూర్యనారాయణ , సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు జిలాన్, షేక్షావలి బాష,జానయ్య విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

ఆదివారం , 7 సెప్టెంబర్, 2025

## రాఘవరెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

దేవాదాయ ధర్మాదాయ శాఖ విశ్రాంత కార్యనిర్వ హణ అధికారి వీర రాఘవరెడ్డి శుక్రవారం అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. వీర రాఘవరెడ్డి భౌతిక కాయానికి శనివారం రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార పద్ధతి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,, ఐచర్ రమణ, నాగ రాజు శ్రద్ధాంజలి ఘటించారు .స్వర్గీయ రాఘవరెడ్డి పవిత్ర ఆత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని పరమే శ్వరుని ప్రార్థించారు .వీర రాఘవరెడ్డి కుటుంబ సభ్యులను,వియ్యంకుడు శేషారెడ్డిని పరామర్శించి సంతాప సానుభూతి తెలియజేశారు.

## నిశ్చితార్థ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్సీ సతీమణిభూమిరెడ్డి ఉమాదేవి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని శ్రీకర్ కళ్యాణ్ మండపం లో శనివారంజరిగిన బూచుపల్లి దీక్షిత, పోలు సతీష్ రెడ్డి ల నిశ్చితార్థ వేడుకలకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు ఘన సన్మానం




ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సిద్ధవటం మండలంలోని ఐసిడిఎస్ భాకరాపేట సెక్టారులో సేవలందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు హ్యాపీ కిడ్స్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం శనివారం నిర్వహించబడింది హ్యాపీ కిడ్స్ హైస్కూల్ కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 20 మంది అంగన్వాడీ కార్యకర్తలకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి గౌరవించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, “చిన్నారుల విద్యారంభం మొదటి మెట్టు అంగన్వాడీ కేంద్రాల నుంచే మొదలవుతుంది. పిల్లలు జీవితంలో మొదటిసారిగా అక్షరాభ్యాసం చేసే ప్రదేశంగా అంగన్వాడీలు కీలక పాత్ర పోషిస్తున్నాయి,” అని చెప్పారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జొన్నాదుల శ్రీరాములు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బాలకొండ గంగాధర్ బహుముఖ ప్రజ్ఞాశాలి - డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు




ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న చరిత్ర అధ్యాపకుడు డా.బాలకొండ గంగాధర్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవం నిర్వహిం చారు. ఆఫీసర్ క్లబ్ లో బాలకొండ గంగాధర్ ని ఆయన ఘనంగా సన్మానించారు. చరిత్ర అధ్యాపకుడే కాకుండా రచయిత, సామాజిక సేవా కార్యకర్త, క్రీడాకారుడు, పర్యాటక రంగ రచయితగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరచి, బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రసిద్ధి చెందారని డిఆర్ఓ కొనియాడారు. అలాగే ఇలాంటి వేడుకలు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తుందని ఆర్డీఓ జాన్ ఇర్విన్ ప్రశంసించారు. అనంతరం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బాలకొండ గంగాధర్ గత కొన్ని దశాబ్దాల నుంచి అనేక కార్యక్రమాల్లో శ్రద్ధ చూపడంతో రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని, 2013లో బెస్ట్ టీచర్, 2024 పర్యాటక రంగంలో రాష్ట్రస్థాయి అవార్డు దక్కిందన్నారు.

## వివాహిత అదృశం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కలసపాడు మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన గాలి అనూష 25 సం భర్త సాయి గత నెల15వ తారీఖున నుంచి కనబడడం లేదని తండ్రి గాలి ప్రసాద్ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు అయినట్లు కలసపాడు హెడ్ కానిస్టేబుల్ విజయకుమార్ తెలిపారు ఎవరికైనా ఆచూకీ తెలిస్తే కలసపాడు ఎస్ఐ తిమోతి సెల్ నెంబర్ 9121100632 గల నెంబర్ను సంప్రదించవలసిందిగా పోలీసులు తెలిపారు.

## పులివెందుల మెడికల్ కాలేజీని ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలి

### - పిపిపి విధానాన్ని విరమించుకోవాలి
### - పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల మెడికల్ కాలేజీని ప్రైవేటుపరం చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జ్ ధ్రువకుమార్ రెడ్డి శనివారం స్పెషల్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలకు సంబంధించి ఏపీ మంత్రివర్గం తీసుకున్న పిపిపి (ప్రభుత్వ-ప్రైవేటుభాగస్వామ్యం) నిర్ణయం పేదల ఆరోగ్యాన్ని గాలికి వదిలేయడమే నని అన్నారు. పేదల అభివృద్ధిని కాంక్షిస్తున్నా పి ఫోర్ పథకం ద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నానని పలుకుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల ఆరోగ్యాన్ని ప్రైవేటు చేతుల్లో పెడుతు న్నాడని ఆరోపించారు . గత ప్రభుత్వంలో రాష్ట్రంలో దాదాపు 17 మెడికల్ కాలేజీల నిర్మాణా న్ని మొదలుపెట్టారు. అందులో పులివెందుల మెడికల్ కాలేజ్ ఒకటి పులివెందుల లలోని మెడికల్ కాలేజ్ భవనాలు 90 శాతం పూర్తయి మెడికల్ కాలేజీలో అవసరమైన ఎక్సరే, సిటీ స్కాన్, ఎమ్మారై లాంటి పరికరాలు దాదాపుగా అమర్చిన తర్వాత ఏరియా హాస్పిటల్ గా ఉన్నప్పుడు 50ఓపి నుంచి మెడికల్ కాలేజీ గా మారిన తర్వాత 500 ఓపి సంఖ్య పెరిగిన తర్వాత కూడా కూటమి ప్రభుత్వం కేవలం రాజకీయ కక్ష సాధింపు ధోరణితో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పులివెందుల మెడికల్ కాలేజీ కి కేటాయించిన 50 ఎంబిబిఎస్ సీట్లు రద్దు చేయమని అక్కడ భవనాలు పూర్తికాలేదు కనీస సౌకర్యాలు లేవు మెడికల్ కాలేజ్ నిర్వహించడం ఏమాత్రం సాధ్యం కాదని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకి లెటర్ రాసి పులివెందుల ప్రాంతంపై తనకున్న వ్యక్తిగత రాజకీయ ప్రతీకార ధోరణి బయటపెట్టారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కనీసం భవనాలను పరిశీలించకుండా మీడియా సమావే శంలో భవనాలే లేవు నిర్వహించడం ఎలా అని మాట్లాడ్డం ఇది ముమ్మాటికి కూటమి ప్రభుత్వానికి పులివెందుల ప్రాంత ప్రజల పైన పైన ఉన్న రాజకీ య వివక్షనేనని అర్థమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్,కమల్ బాషా, జవహర్, రంతు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడుకి ఘన స్వాగతం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



రాజంపేటలో శనివారం మధ్యాహ్నం జరిగిన అభినందన సభ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సత్య కుమార్ గారు, రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శిగా ఇటీవలే నియమితులైన నాగోతు రమేష్ నాయుడు గారికి రాజంపేట టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం ఏ.బి. చంద్రారెడ్డి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ, “మంత్రివర్యులు సత్య కుమార్ గారు తొలిసారి రాజంపేటకు రావడం గర్వకారణం. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన వైద్య పరికరాల కొరత ఉందని మంత్రికి తెలియజేశాం. వెంటనే స్పందించిన మంత్రి, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారితో చర్చించి ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు” అని తెలిపారు ఇక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నాగోతు రమేష్ నాయుడు గారి గురించి మాట్లాడుతూ, “వారు రాజంపేట ప్రాంతానికి చెందినవారిగా విద్యార్థి దశ నుంచి కార్యకర్తగా ఎదిగి ఈ స్థాయికి చేరడం ఎంతో గర్వకారణం. రాబోయే రోజుల్లో మరిన్ని కీలక పదవులను చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం” అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వానికి చెందిన పలువురు ముఖ్యనాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సభ ఉత్సాహభరితంగా కొనసాగింది.

## విద్యా రంగ సమస్యలను పరిష్కరించండి

ప్రజాభూమి, పులివెందుల



విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాల ని, ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్ ఆర్ వెంకట జనార్దన రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ రిజ్వానలి, కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పోలు నాగేంద్రారెడ్డి,ఒంటెద్దు సుధాకర్ రెడ్డి లు పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయే ట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆయన స్వగృహంలో కలిసి ఉపాధ్యాయ రంగం ఎదుర్కొం టున్నటువంటి సమస్యలను పరిష్కరించాలని విన్నపించారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి మెమో 57 అను సరించి వెంటనే పాత పెన్షన్ అమలు చేయాలని, పెండింగ్ డిఏలను చెల్లించాలని, ఉద్యోగస్తులకు మధ్యంతర భృతినీ వెంటనే ప్రకటించి పిఆర్సి కమిటీని నియమించాలని , అంతర్ జిల్లా బదిలీలు పారదర్శకంగా జరిగేలా చూడాలని కడప జిల్లాలో పోస్టులు ఖాళీ లేవని చెప్పకుండా అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి బదిలీలు జరపాలని వారు కోరారు. అలానే గెస్ట్ ఫ్యాకల్టీ లకు వేతనాన్ని పెంపుదల చేసిందనుకు గెస్ట్ ఫ్యాకల్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ముందుగా వారు అయన ను దుశాలవాతో ఘనంగా సత్కరించారు

## స్నేహిత అమృత హస్తం సేవాసమితి కి సేవా రత్న అవార్డు

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల స్నేహిత అమృత హస్తం సేవాసమితి కి రాష్ట్ర స్థాయి సేవా రత్న అవార్డు లభించింది. చాలా కాలంగా స్నేహిత అమృత హస్తం సేవా సమితి అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తుగా ప్రజా సంకల్ప ఆధ్వర్యంలో ఈ అవార్డు ను ఆదివారం కడప నగరం బాలాజీ నగర్ లోని శ్రీ హరి డిగ్రీ కళాశాల సమావేశ మందిరం లో సేవాసమితి బృందం కి ఈ అవార్డు అందజేయనున్నారు. సేవా సమితి బృందం కుటుంబ సభ్యులతో కలిసి విచేయవలసినదిగా ప్రజా సంకల్ప వేదిక జాతీయ కమిటీ కేంద్ర కార్యాలయం ప్రతినిధి ప్రేమనాథ్ ఆహ్వానం పలికినట్లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తెలిపారు. సేవలల్లో తమ సంస్థ కి అవార్డు రావడం ఎంతో సంతోషం గా ఉందని ఆయన వెల్లడించారు.

## ప్రతి ఒక్కరు మానవత సభ్యత్వం కలిగి ఉండాలి

### - మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్. యోగీశ్వర బాబు

ప్రజాభూమి, వేంపల్లె



మానవత సభ్యత్వం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగేశ్వర బాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మానవత కుటుంబ సభ్యులతో కలిసి మూడు రోజులుగా స్థానిక పట్టణంలో మానవత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు మాట్లాడుతూ మానవత అనేది కేవలం ఒక స్వచ్ఛంద సేవా సంస్థ మాత్రమే కాకుండా, సమాజంలో వెలుగులు నింపే ఉద్యమమని అన్నారు. అవసరమైన వారికి అండగా నిలబడటం, బాధలో ఉన్నవారికి భరోసా ఇవ్వటం, విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం మానవతా సంస్థ ప్రధాన లక్ష్యమని వివరించారు. మానవత సభ్యత్వం తీసుకోవడం ద్వారా సమాజం పట్ల తమ బాధ్యతను , సేవా దృక్పథాన్ని గుర్తుకు చేస్తుందని తెలిపారు. అనంతరం మానవత మండల కో - చైర్మన్ కావలి కృష్ణతేజ మాట్లాడుతూ సమాజం ఎదగాలంటే ప్రతి ఒక్కరూ మానవత దిశగా ఒక అడుగు ముందుకు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, సతీష్, సుభాష్, డాక్టర్ రంగయ్య , రామ్మోహన్ రెడ్డి, మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



మండలంలోని అచ్చువెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోసర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్బంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ప్రధానోపాధ్యాయులు వెంకట నాయుడు , అంగడి నాగేంద్ర, నాగరాజు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వారు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల భవితవ్యాన్ని తీర్చిదిద్ద డంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదేనని, సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక సామాన్య ఉపాధ్యాయు డిగా ఉండి తర్వాత భారతదేశం నకు రెండో రాష్ట్ర పతి గా, మహాతత్వవేత్తగా ఉండి విద్య పట్ల ప్రేమ, భోదన పై చూపిన తపన కారణం గా అయన పుట్టినరోజు ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కుంటున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు జరిపిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు చివరిగా ఉపాధ్యాయు లందరికి విద్యార్థుల శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రాజశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి వల్లి సాహెబ్, సరోజ వాణి విజయలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య హైస్కూల్లో ధ్యానం ప్రాముఖ్యత పై అవగాహన




ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్ లో కడప పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీకి చెందిన పిరమిడ్ మాస్టర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ధ్యానం ప్రాముఖ్యతను వివరిస్తూ ఉపన్యాసాలు అందించారు. ఈ ధ్యానం కార్యక్రమంలో సంజీవ్, బాలశివ ప్రసాద్, రాము, వంశీ రెడ్డి వంటి పిరమిడ్ మాస్టర్స్ పాల్గొని ధ్యానం చేయడం వల్ల కలిగే ఆత్మశాంతి, ఏకాగ్రత, మానసిక స్పష్టత వంటి అంశాలను విధ్యార్ధులకు వివరించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిడిని ఎదుర్కొంటున్న తరుణంలో ధ్యానం ఒక అద్భుతమైన సాధనమని ధ్యానం మాస్టర్ లు విశదీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ ధ్యానం ద్వారా విద్యార్థులు చదువులోనే కాకుండా జీవితంలోనూ విజయాలు సాధించగలరని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వంట ఏజెన్సీ బిల్లులు చెల్లించకపోతే ఆత్మహత్యలే శరణ్యం

### వంట ఏజెన్సీలను అధికారులు తొలగించడం అన్యాయం ..

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల కె ఎస్ ఆర్ ఎమ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 సంవత్సరాల నుండి వంట ఏజెన్సీలుగా బద్రి వెంకటసుబ్బమ్మ, గాజుల లక్ష్మమ్మ బద్రి పీరయ్య పనిచేస్తున్నారు. మాకు సకాలంలో బిల్లులు అందిన అందకపోయినా పిల్లలకు నాణ్యమైన భోజనాలు ఏర్పాటు చేసినాము. మాకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా వంట ఏజెన్సీగా మమ్మును తొలగించినారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రెండు లక్షల 40 వేలు రూపాయల బకాయిలు చెల్లించకుండా మమ్ములను తొలగించడం అన్యాయం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు మాకు బిల్లులు చెల్లించకపోతే మేము ఆత్మహత్య చేసుకుంటామని ఆవేదన చెందారు. మీడియా ప్రధాన ఉపాధ్యాయుడు శివకుమార్ ను వివరణ కోరగా వంట ఏజెన్సీలో విద్యార్థులకు అందించే భోజనము బాగుంటుందని తెలిపారు, వంట ఏజెన్సీ లను తొలగించడం నాకు తెలియదు. త్రీ సభ్య కమిటీ ( ఎంఈఓ, ఎమ్మార్వో ఎంపీడీవో) ఆదేశాల మేరకు వారిని తొలగించడం జరిగిందని తెలిపారు.

## వేతనాలు అందక కష్టాల కడలిలో గ్రామ పంచాయతీ కార్మికులు

ప్రజాభూమి ,వేంపల్లి

గ్రామపంచాయతీ లోని పారిశుద్ధ్య కార్మికులు తాగునీటి సరఫరా సిబ్బందికి 5,6 నెలలుగా వేతనాలు అందక కష్టాల కడలిలో సమ్మె చేస్తున్నారని తక్షణం వేతనాలు ఇవ్వాలని శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని పంచాయతీ కార్యాలయంలో ఏవో ఖాదర్ బాషా గారికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి బాదుల్లా జిల్లా కార్యదర్శి జి మద్దిలేటి నగర అధ్యక్షులు పి సుబ్బరాయుడు నాయకులు సునీల్ లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ కార్మికులు కడుపులు ఖాళీ తమ కుటుంబాల పోషణ కోసం కష్టతరమై సమ్మె చేస్తున్నారని కరెంట్ చార్జీలు పాలు ఇంటి బాడుగలు పిల్లల చదువులకు ఆసుపత్రులకు అప్పులు చేసి ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలో నిధులు అన్నీ ఉన్న అల్లుడు నోట్లో చెని అన్నట్టుగా కార్మికుల పరిస్థితి ఉన్నదన్నారు.గత 8 నెలలుగా ఈవో లేకపోవడంతో పారిశుద్ధ్యం పడక వేసిందని అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులకు నెలవారి మామూళ్ళు ఇచ్చేందుకు భయపడి అధికారులు ముందుకు రావడం లేదన్నారు. గత 15 నెలలుగా కార్మికుల వేతనాల నుంచి కటింగ్ వేసిన పిఎఫ్ డబ్బులు ఎల్ఐసి డబ్బులు ఎక్కడ జమవుతున్నాయో అర్థం కాని పరిస్థితి నెలకొన్నది అన్నారు. వేంపల్లి పంచాయతీ పరిపాలన గాడిలో పెట్టేందుకు తక్షణం జిల్లా కలెక్టర్ గారు ఈవో ను తక్షణమే నియమించాలని విజ్ఞప్తి చేశారు.



ప్రజాభూమి

తూర్పుగోదావరి 8

ఆదివారం , 7 సెప్టెంబర్, 2025

# మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన పలువురు కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్లు

## హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి అభినందించిన మంత్రి దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు

కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఇటీవల నిడదవోలు నియోజకవర్గం నుండి నామినేటెడ్ పోస్టులకు నియమితులైన పలువురు డైరెక్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. శనివారం నిడదవోలు క్యాంప్ ఆఫీస్ లో మంత్రి కందుల దుర్గేష్ ను ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ డైరెక్టర్ వెలగన దుర్గ అనంతలక్ష్మీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ముంతాజ్ బేగం, అగ్రికల్చరల్ మిషన్ డైరెక్టర్ కోరశిఖ చంద్రమౌళిలు కలిశారు. టీడీపీలో క్రియా శీలకంగా ఉండి కూటమి విజయానికి దోహదపడి పదవులు వరించిన వారిని మంత్రి దుర్గేష్ అభినందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



పదవీలో ఉన్నంత కాలం కళాకారుల సంక్షేమానికి, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మైనార్టీల సంక్షేమానికి, రైతుల సంక్షేమానికి కృషి చేయాలని మంత్రి కందుల దుర్గేష్ ఆయా డైరెక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా వారు మంత్రి దుర్గేష్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నిడదవోలు పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, టీడీపీ సెక్రటరీ తిరుపతి సత్యనారాయణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనాల ఏర్పాట్ల పర్యవేక్షణలో డిఎస్పీ సుంకర మురళీమోహన్

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆలమూరు – జొన్నాడ బ్రిడ్జి వద్ద వినాయక నిమజ్జనాల ఏర్పాట్లను కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా సి.ఐ మురళీకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ కి పలు సూచనలు చేశారు. నిమజ్జన ప్రదేశాల వద్ద భద్రతా బందోబస్తు పటిష్ఠంగా ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు తగిన పోలీసు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. ప్రజలతో సమన్వయం పాటిస్తూ శాంతిభద్రతలు కాపాడడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. అదేవిధంగా నిమజ్జనాల సమయంలో ప్రత్యేక పేట్రోలింగ్ నిర్వహించడంతో పాటు ప్రతి క్షణం అప్రమంత్రంగా ఉండాలి అని సూచించారు.

# రావులపాలెం సచివాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రభుత్వం నిర్ణయాలు మార్చుకోవాలని డిమాండ్

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఆదేశాల మేరకు రావులపాలెం మండలంలో పని చేస్తున్న గ్రామ సచివాలయ ఉద్యోగుల ప్రభుత్వం తీసుకుంటున్న అస్తవ్యస్త నిర్ణయాలను, అనవసర యాప్ లను తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఆయా సచివాలయ ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజర య్యారు. మద్యాన్న భోజనం విరామ సమయంలో రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మండల పరిషత్ ఎవో కె.మంగతాయారు కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసారు. అలాగే తొలుత ఆయా గ్రామ సచివాలయాల వద్ద తాము ఎదుర్కొంటున్న బాధలను వివరిస్తూ రూపొందించిన పత్రంపై ఉద్యోగులందరూ సంతకాలు చేసి సంబంధిత పంచాయతీ గ్రామ కార్యదర్శులకు అందజేసారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల వ్యతిరేక వైఖరిని ప్రభుత్వం విడానాడకుంటే భవిష్యత్ నిరసన కార్యక్రమాన్ని ప్రకటిస్తామని వారు హెచ్చరించారు.

# తూర్పు గోదావరి జిల్లా పౌల్ట్రీ రైతులకు జాగ్రత్త చర్యలు పై సూచన కోళ్లు మృతి చెందితే 8834058087 నంబర్‌కు సమాచారం ఇవ్వాలి డి ఏ హెచ్ వో టి.శ్రీనివాస రావు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లా పౌల్ట్రీ రైతులకు తెలియజేయునది ఏమనగా, ఇటీవల రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో వివిధ కారణాల వలన కోళ్లు అధిక శాతం మృత్యువాత పడుతున్నాయనీ, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని రైతులు, పెరటి కోళ్ల పెంపకందార్లు, అలాగే మార్కెట్లలో వ్యాపారస్తులు తమ ఫారాల్లో బయో సెక్యూరిటీ ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసి ఎటువంటి అలసత్వం చూపరాదనీ జిల్లా పశుసంవర్ధక అధికారి టి. శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన లో తెలియ చేశారు.ఎప్పటికప్పుడు పశు సంవర్ధక శాఖ తరచుగా జారీచేసే సూచనలను పౌల్ట్రీ రంగంలో నీ వారు తప్పనిసరిగా పాటించ వలసిందిగా కోరడమైనది.తూర్పు గోదావరి జిల్లాలో ఎక్కడైనా పెద్ద సంఖ్యలో కోళ్లు మృతి చెందితే, సమీప పశుసంవర్ధక శాఖ సిబ్బందికి తెలియ చేయాలని కోరడం జరిగింది. అదే సమయంలో జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయ కాల్ సెంటర్ (ఫోన్: 8834058087) కు తక్షణమే సమాచారం ఇవ్వవలసిందిగా జిల్లా ప్రజలకి, పౌల్ట్రీ రంగంలో ఉన్న రైతులందరికీ తెలియ చేస్తున్నామని జిల్లా పశుసంవర్ధక అధికారి టి. శ్రీనివాసరావు పేర్కొన్నారు

# అగ్ని బాధ్యత కుటుంబానికి పలువురి చేయూత

ప్రజాభూమి ,వేలేరుపాడు



మండలంలోని రేపాక కొమ్ము గ్రామంలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన తెల్లం బాయమ్మ కుటుంబానికి శనివారం పలువురు దాతలు వివిధ రకాల సహాయాలను అందజేశారు. ప్రమాదవశాత్తు రేపాకగోమ్ము గ్రామంలో శుక్రవారం సాయంత్రం తెల్లం బాయమ్మ ఇల్లు పూర్తిగా కాలిపోయింది. సుమారు 1 లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. సర్వం కోల్పోయిన తెల్లం బాయమ్మ కు శనివారం ఎస్సై నవీన్ కుమార్ సిబ్బందితో కలిసి బాయమ్మను పరామర్శించి నిత్యావసర వస్తువులు అందించారు. సిబ్బంది మురళి, పరమేష్ పాల్గొన్నారు. అలానే తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ బాధితురాలని పరామర్శించి నిత్యవసర వస్తువులు, నగదు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు అమరవరపు అశోక్, కురుమేళ్ళ సుధాకర్, పసుపులేటి లక్ష్మయ్య, కరటూరి రాధాకృష్ణ, కోటిపల్లి ముత్యాలరావు, కట్టం రాంబాబు, గోపు పెంటారావు, జార్జి పుల్లారావు ,అమరవరపు వెంకన్న, పాషా ,వెంకటకృష్ణ, సీతారాములు, కృష్ణ, జనసేన పార్టీ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బాధితురాలను ఫోన్లో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గణేషుల ఆదినారాయణ ,దేవి రెడ్డి సుధాకర్, పోడియం తులసి, మంచర్ల సమ్మయ్య, గుండారపు శివకృష్ణ ,కమ్మ చిచ్చు సాంబ, కోడూరి నాగు, తెల్లం శివ, ఆస వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రత ను ప్రోత్సహించే దిశగా స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులు ప్రధానంకు ఏర్పాట్లు -కలెక్టర్ మహేష్ కుమార్



ప్రజా భూమి,అమలాపురం జిల్లా బ్యూరో

పరిశుభ్రతను ప్రోత్సహించే దిశగా స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులను ప్రధానం చేయడానికి సన్నద్ధమైంద ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ స్వచ్ఛ సర్వేక్ష న్ అవార్డుల విధి విధానా లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. దేశంలో పరిశుభ్రతను ప్రోత్సహిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల ఎంపిక ప్రక్రియను జిల్లా అధికారు లు స్వయం పరిశీలన చేసి పారదర్శకంగా వేగవంతం చేయాలని మరియు అన్ని విభాగాలలో ఉత్తమ అవా ర్డులు ఎంపిక జరగాలన్నా రు. జిల్లాలోని ఉత్తమ ప్రభుత్వ కార్యాలయాలు, పురపాలక సంఘాలు, మున్సిపల్ వార్డులు గ్రామపంచాయతీలు, అంగన్వాడి సెంటర్లు, బస్టాండ్ లు, ఆసుపత్రిలు, పాఠశాలలు, రైతు బజార్ల నుండి ఉత్తమమైన వాటిని మాత్రమే అవార్డులకు ఎంపిక చేయాలని దానికి అనుగుణంగా అవార్డులు ఎంపిక పూర్తి చేయాలని అధికారులును ఆదేశిం చారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామపంచాయతీ అధికారి డి.శాంతి లక్ష్మీ ఆర్డబ్ల్యూఎస్ ఎస్, ఇ సి.హెచ్, ఎన్. వి. కృష్ణా రెడ్డిడీ ఎల్ డి ఓ లు అమలా పురం, రామచంద్రపురం, కొత్తపేట జె.వేణుగోపాల్, వి.విజయ లక్ష్మి, ఎస్. ఎన్. రాజేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్లు అమలాపురం, రామచంద్రాపురం ,మండపేట వి. నిర్మల్ కుమార్, జి.శ్రీకాంత్, టి.వి.రంగా రావు, తదితరులు పాల్గొన్నారు

# బాల నేరస్తుల కేసులు విషయంలో మెరుగైన సేవలు అందించాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సూచనలు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల ప్రకారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యులతో సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ, బాల నేరస్థుల కేసుల విషయంలో మెరుగైన సేవలు అందించడానికి కావలసిన సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ 3 వ అదనపు మెజిస్ట్రేట్ పి .వి రాఘవేంద్ర రావు, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎ వి సుబ్బ రాజు, డిస్ట్రిక్ట్ ఎస్ .టి వెల్ఫేర్ ఆఫీసర్ ఎమ్ నాగ శిరీష, డిస్ట్రిక్ట్ బి సి వెల్ఫేర్ ఆఫీసర్ బి . శశాంక, జిల్లా విద్యాశాఖాధికారి కే వాసుదేవ రావు, వైద్య ఆరోగ్య శాఖ ప్రతినిధి పి కోమలి, సిడబ్ల్యుసిచైర్ పర్సన్ పి సూర్య ప్రభావతి, జేజే బి ప్యానెల్ లాయర్స్, జేజే బి మెంబర్స్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జబీన తదితరులు పాల్గొన్నారు.

# ఆసియన్ అడ్మైరబుల్ అచీవర్స్-2025 లో డాక్టర్ యెనుముల విశ్వకనకం





ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – రావులపాలెం ప్రభుత్వ జూని యర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రిన్సిపాల్ ఎస్.వి.సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ, అమలాపురం విద్యా రంగానికి అపూర్వ గౌరవాన్ని రావుల పాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకుడిగా సేవలందిస్తున్న డాక్టర్ యెనుముల విశ్వకనకం ఆసియా ఖండ స్థాయిలో విశిష్టమైన సేవలందిస్తున్న ప్రతిభావంతులను ఎంపిక చేసి గౌరవించే "ఆసియన్ అడ్మైరబుల్ అచీవర్స్ – 2025" పుస్తకంలో ఆయనకు స్థానం దక్కడం విశేషమని, ఈ విజయంతో అమలాపురం పేరు ఆసియా స్థాయిలో ప్రతిధ్వనించింది. ఆసియా ఖండంలోని జపాన్, కొరియా, చైనా, సౌదీ అరేబియా, కువైట్ తదితర దేశాల ప్రముఖులతో పాటు డాక్టర్ విశ్వ కనకం ఈ జాబితాలో చోటు దక్కించుకోవడం గర్వకారణం. నిస్వార్థ పూర్వకంగా సమాజానికి, విద్యారంగానికి అంకితభావంతో పనిచేస్తున్న వారిని గుర్తించి ఆసియన్ అచీవర్స్‌గా ఎంపిక చేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది. డాక్టర్ విశ్వకనకం గత 33 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఎన్నో తరాల విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లారు. ఆయన శిష్యులు దేశవ్యాప్తంగా డాక్టర్లు గా, లెక్చరర్లు గా, ఉపాధ్యాయులు గా, ప్రిన్సిపాల్స్ గా, వివిధ రంగాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడి సమాజానికి సేవలందిస్తున్నారు. ఆయన విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో చూపిన కృషి అందరినీ ఆకట్టుకుంటోంది. 2016లో నాగార్జున విశ్వవిద్యాలయం నుండి పీహెచ్.డి పొందిన ఆయనకు 2022లో గౌరవ డాక్టర్ ఆఫ్ సైన్స్ పట్టా లభించింది. అదే సంవత్సరం మదర్ థెరిసా గోల్డ్ మెడల్ అవార్డు అందుకున్నారు. విశ్వకనకం వంటి అంకితభావం కలిగిన అధ్యాపకులు మరింత ముందుకు వస్తేనే విద్యా రంగం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.వి. సూర్యనారాయణ రెడ్డి అన్నారు.అనంతరం విశ్వకనకం సహా అధ్యాపకులు, కళాశాల ప్రిన్సిపాల్ సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.తమను ఇటువంటి స్థానంలో ఉంచిన ఉపాధ్యుడుకి శిష్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపీ మిథున్ రెడ్డి ని కలిసిన చిర్ల జగ్గిరెడ్డి



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం –రాజమండ్రి కేంద్ర కారాగారం నుండి శనివారం సాయంత్రం మధ్యంతర బెయిల్‌పై విడుదల అయిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని, పుంగనూరుశాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. ఆయనతో పాటు అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ, జక్కంపూడి విజయలక్ష్మి, గొల్లపల్లి సూర్యారావు, పినిపే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


# విఆర్ పురం మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

ఈ నెల 8వ తేదీన సోమవారం మండలంలో ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పర్యతించనున్నారని, ఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు మాదిరెడ్డి సత్తిబాబు శనివారం రేఖపల్లిలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆయన తెలిపారు. సోమవారం నాడు వీఆర్పురం మండలంలో వరద బాధితులను పరామర్శించడానికి చింతరేవుపల్లి, పెద్ద మట్టపల్లి మీదుగా రేకపల్లి మీదుగా రాజుపేట వీఆర్పురం కాలనీ వడ్డీగూడెం గ్రామాలలో వరద బాధితులను పరామర్శించి, అనంతరం రేకపల్లిలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు ఇంటి వద్ద మూడు గంటలకు కార్యకర్తల సమావేశం ఉన్నందున ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ బాబు, రంపచోడవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారు కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల నాయకులకు కార్యకర్తలకు ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, జిల్లా ఆర్టిఐ విభాగం అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, గ్రీవెన్స్ అధ్యక్షులు ముత్యాల మురళి, మండల కమిటీ సభ్యులు మోడెమ్ నరేష్, చీమల కాంతారావు మాచర్ల వెంగళరావు, గూటలా ముత్యాల రావు, గూటాల నవీన్ రేఖపల్లి ఎస్సీ కాలనీ యూత్ సభ్యులు మాచర్ల సురేంద్ర, నూనె రవీంద్ర, చీమల రంజిత్, వరక రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎగుమతులపై వామపక్షాల ధర్నా



ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

తహశీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం వామపక్షాల నాయకులు ధర్నా చేశారు నేత సాలి రాజశేఖర్ మాట్లాడుతూ అమెరికా ప్రభుత్వం భారత ఎగుమతులపై అదనంగా 50% పన్నులు విధించడం దుర్మార్గం అన్నారు రాష్ట్రంలో ఆక్వా రంగం తీవ్రంగా దెబ్బతింటుందన్నారు రొయ్యలు చేపలు 40 శాతం ఎగుమతులు మన రాష్ట్రం నుంచి అమెరికాకు వెళ్తున్నాయన్నారు అలాంటిది మన దేశాన్ని ఈ ఈ రాష్ట్రం ని ఈ విధంగా చేయుట మంచి పద్ధతి కాదు అని ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కరించాలి తెలిపారు

# సీఎం చేతుల మీదుగా స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న ప్రొఫెసర్ ఉమా

ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ప్రొఫెసర్ పి. ఉమామహేశ్వరి దేవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు –2025ను అందుకున్నారు. శుక్రవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బెస్ట్ టీచర్ అవార్డ్స్ కార్యక్రమంలో ఆచార్య పి ఉమామహేశ్వరి దేవి బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ, రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి మరియు విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు ఆచార్య పి ఉమామహేశ్వరి దేవిని అభినందించారు. నన్నయ యూనివర్సిటీలో ఉమామహేశ్వరిదేవి మేనేజ్మెంట్ ఆచార్యులుగా విధులు నిర్వహిస్తూ, యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ గా, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ గా సేవలందిస్తున్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ నుండి 2015లో పిహెచ్‌డి పొందారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎంబీఏ మరియు ఎం.ఫిల్. పూర్తి చేశారు. ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య డి జ్యోతిర్మయి, విభాగాధిపతి ఆచార్య ఎన్ ఉదయభాస్కర్, విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఉమామహేశ్వరిదేవికి శుభాకాంక్షలు తెలియజేశారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh.and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641, Cell :9110780469/ 9502116677